
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20


జగిత్యాల

మంగళవారం | 22-8-2017



ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంతో ఇక్కడి ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయి. రైతుల బతుకు చిత్రం మారింది. కాలువల్లో నీరు రావడంతో బీడు భూములన్నీ పొలాలుగా మారాయి. 1970లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందింది. సాగునీరు సమృద్ధిగా అందుతుండటంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఏర్పడింది. రైతులు ఆర్థికంగా స్థిరపడ్డారు. బతుకు దెరువుకోసం వలసలు ఆగిపోయాయి. విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చిం ది. పట్టణీకరణ పెరిగి వ్యాపారాలు వృద్ధి చెందాయి. ఉన్నత విద్య కోసం ఎంతో మంది విదేశాలకు వెళ్లారు. రాను రాను అభివృద్ధిలో పల్లెలు కూడా పట్టణాలతో పోటీపడుతున్నాయి.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



మారిన బతుకు చిత్రం

- ఎస్సారెస్పీ కాలువల నిర్మాణంతో ప్రతి ఇంటా ధాన్యరాశులు
- మారిన జీవన ప్రమాణాలు
- మెరుగుపడిన విద్య, వైద్యం
- సాగు, తాగునీటికి తీరిన కొరత

● మధ్య పేజీల్లో..

శ్రీరాంసాగర్‌కు

వరద ఉధృతి

- ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు
- ప్రాజెక్ట్‌లోకి లక్షా 16 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ఒక్క రోజే 9 టీఎంసీలు పెరిగిన నీటిమట్టం
- ప్రాజెక్ట్ నీటమట్టం 19.91 టీఎంసీలు
- భారీ వర్షాలతో నిండిన విష్ణుపురి ప్రాజెక్ట్
- అర్ధరాత్రి గేట్లు ఎత్తే అవకాశం

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

8



ఎస్సారెస్పీలో పెరుగుతున్న నీటి మట్టం



ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

నిరసనల వెల్లువ..

- పోతారం చెరువు ఎల్లంపల్లి నీటితో నింపాలని కలెక్టరేట్ ఎదుట అఖిలపక్షం ధర్నా
- సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ
- గ్రామీణ తపాలా ఉద్యోగుల ఆందోళన
- గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

9

◆ జగిత్యాల టౌన్

కరుణించు తల్లీ..

- ముగిసిన పోచమ్మతల్లి వార్షికోత్సవం
- గోపిక, దుర్గామాత వేషధారణతో చిన్నారుల సందడి
- ఆకట్టుకున్న కోలాటాలు, ఉట్టి వేడుకలు

◆ జగిత్యాల టౌన్

20



పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి వేషధారణలో చిన్నారులు

రైతులు ఆధార్ లింక్ చేసుకోవాలి

● నెలాఖరులోపు పీఎంఎఫ్‌బీవై ప్రీమియం చెల్లించాలి
● జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ



ఇంటర్వ్యూ

జగిత్యాల అగ్రికల్చర్: పంట రుణాలు పొందిన రైతులు సంబంధిత బ్యాంకులకు వెళ్లి క్రాప్ ఇన్సూరెన్స్‌కు ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంఅందించే 7శాతం వడ్డీ రాయితీ వర్తించదని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ గౌతమ్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పంట రుణాల పరిస్థితి, క్రాప్ ఇన్సూరెన్స్, ముద్ర రుణాలు, రుణ మాఫీ నిధుల పూర్తి వివరాలను ఆంధ్రజ్యోతితో వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: జగిత్యాల జిల్లాలో పంట రుణాల టార్గెట్ ఎంత? ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు?

లక్ష్మీనారాయణ: జిల్లాకు ఈ సంవత్సరానికి మొత్తం రూ.1307 కోట్ల పంట రుణాలు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రూ.784 కోట్లు ఇవ్వాలన్న లక్ష్యానికి ఆగస్టు ఒకటో తేదీ వరకు 248 కోట్ల రూపాయల వరకు అందజేశాం. ఒకటో తేదీ తర్వాత నుంచి పంట రుణాల పంపిణీ వేగంగా సాగుతోంది. రబీ సీజన్‌లో రూ.523 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.జిల్లాలో ఆంధ్రబ్యాంక్, కెడీసీసీ బ్యాంకులు లక్ష్యానికి దగ్గరగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు ఏవిధంగా ఉంది?

లక్ష్మీనారాయణ: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి సాగు చేసిన రైతులు ఈనెల 31వ తేదీలోగా పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలి.లేనిపక్షంలో బీమాకు అనర్హులవుతారు. వ్యవసాయ అధికారుల ద్వారా రైతులను చైతన్యపరిచి పంట రుణాలను రెన్యువల్ చేసుకునేలా చర్యలు చేపడుతున్నాం. బ్యాంకర్లతో మాట్లాడి జాప్యం చేయకుండా వెంటనే రెన్యువల్ చేయడంతోపాటు బీమా పథకంలో రైతులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వం విడుదల చేసిన నాలుగో విడత రుణ మాఫీ నిధులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

లక్ష్మీనారాయణ: జగిత్యాల జిల్లాకు నాలుగో విడత కింద రూ.109,64,83,628 రావాల్సి ఉంది. ఇందులో ఎస్‌బీఐ, యూబీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐకి సంబంధించి ఇంకా రూ.15.32 కోట్ల రుణమాఫీ నిధులు రావాల్సి ఉంది.ప్రభుత్వం నుంచి రాగానే సంబంధిత రైతుల ఖాతాలో వేసేవిధంగా చర్యలు చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: పంట రుణాల పంపిణీలో బ్యాంకులు జాప్యం చేస్తున్నాయనే రైతుల ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

లక్ష్మీనారాయణ: రైతులు బ్యాంకుల్లో పంట రుణాలను తీసుకోవడానికి వెళ్లేటప్పుడు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకెళ్లాలి. బ్యాంక్ నిబంధనల ప్రకారం ధ్రువీకరణ పత్రాలన్నీ ఇస్తే బ్యాంకులు పంట రుణాలను వెంటనే ఇస్తాయి. అన్ని పత్రాలను సమర్పించినా పంట రుణాలను ఇవ్వడంలో జాప్యం చేస్తే మా దృష్టికి తీసుకురావాలి. సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాం.రుణాలు పొందిన రైతులు సంవత్సరంలోపు పంట రుణాలను చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ పొందాలి. సంవత్సరం దాటితే ప్రభుత్వం ఇచ్చే రాయితీలను కోల్పోవాల్సి ఉంటుంది.

టెక్నాలజీ





మీ చేతిలోనే

సీసీ కెమెరా..!


● స్మార్ట్‌ఫోన్‌ను కెమెరాగా మార్చుకునే అవకాశం
● ప్రత్యేక యాప్‌లతో సీసీ రికార్డింగ్

మెట్‌పల్లి: ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఏ పని కావడం లేదు. ప్రతి ఇంట్లో స్మార్ట్‌ఫోన్లు దర్శనమిస్తుంటాయి. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ సహకారంతో ప్రస్తుతం స్మార్ట్‌ఫోనే సీసీ కెమెరాగా కూడా ఉపయోగ పడుతున్నాయి. అరచేతిలో ఇమిడిపోయే స్మార్ట్‌ఫోన్‌తో మీ ఇంటి వద్ద, ఇంట్లో ఏం జరుగుతుందో చూసుకునే అవకాశాన్ని స్మార్ట్‌ఫోన్లు కల్పిస్తున్నాయి.నేరాల నియంత్రణ కు, పలు కేసుల పరిశోధనలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలను బిగించడానికి సుమారు రూ. 50 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఇటీవల వచ్చిన పలు ప్రత్యేక ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారా కేవలం రెండు స్మార్ట్ ఫోన్లు మన చేతిలో ఉంటే ఇంట్లో సీసీ కెమెరా ఉన్నట్లే. ఈ అరుదైన టెక్నాలజీపై 'ఆంధ్రజ్యోతి' అంది స్తున్న ప్రత్యేక కథనమిది.



తక్కువ ఖర్చుతో సీసీ కెమెరా ఏర్పాటు...

రెండు ఆండ్రాయిడ్ ఫోన్లు మన వద్ద ఉంటే ఇంట్లో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునే అవకాశముంది. ఇందుకు రెండు బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయాలి. ప్రత్యేక యాప్ ద్వారా కాస్త తక్కువ ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవచ్చు. దీంతో ఖర్చు ఆదాకావడంతో పాటు సొంతంగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామన్న అనుభూతి కలుగుతుంది.





కావాల్సినవి రెండు స్మార్ట్‌ఫోన్లు..

ఇంట్లో ప్రత్యేక సీసీ కెమెరాల అవసరం లేకుండానే స్మార్ట్ ఫోన్‌నే సీసీ కెమెరాగా వినియోగించే అవకాశముంది. ముందుగా రెండు స్మార్ట్ ఫోన్‌లలో 'ఫ్రీ వైఫై కెమెరా' ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఒక ఫోన్‌ను రిసీవర్‌గా, మరో ఫోన్‌ను రికార్డర్‌గా సెట్ చేసు కోవా లి. రిసీవర్‌గా ఉన్న ఫోన్‌ను వెంట ఉంచుకొని,రికార్డర్‌గా సెట్ చేసిన స్మార్ట్‌ఫోన్‌ను ఇంట్లో అన్ని కనిపిస్తూ రికార్డ్ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలి. ఇప్పుడు మనం సెట్ చేసిన రికార్డర్ అక్కడ జరుగుతున్న దృశ్యాలను రికార్డ్ చేస్తూ మన రిసీవర్ ఫోన్‌కు ఎప్పటికప్పుడు చూపుతుంది. ఈ సింపుల్ టెక్నాలజీతో మన ఇంట్లో జరిగే విషయాలన్నీ ఇట్టే తెలుసుకోవచ్చు.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకుఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4) ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6) మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటి గంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం 4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన,ధర్మధర్శనం.
9) సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.



10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం,కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

పీఈటీలకు పదోన్నతి కల్పించాలి

● జిట్టబోయిన శ్రీను, పీఈటీ యూనియన్ జిల్లా ఈసీ మెంబర్



ఉద్యోగి వాయిస్

వెల్గటూర్: ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలను ప్రభుత్వం పీడీలుగా పదోన్నతి కల్పించాలి. ప్రతీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి. విద్యార్థులు ఇతర ప్రదేశాలకు ఆటలు ఆడడానికి వెళ్లడానికి రవాణా భత్యం చెల్లించాలి. అందుకుగాను పాఠశాలకు ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయాలి. ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం సైన్స్ ల్యాబ్, లైబ్రరీలకు నిధులు కేటాయిస్తున్నట్లుగానే ప్రతీ సంవత్సరం ప్రభుత్వం ఆటల నిర్వహణకు నిధులు కేటాయించాలి. అన్ని శాఖలలో నియామకాలకు క్రీడాకారులకుఉన్న రెండుశాతం రిజర్వేషన్ జీవోను ప్రభుత్వం అమలు చేయాలి. జాతీయ స్థాయి క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలకు నిధులు కేటాయించాలి.



డయల్ యువర్ కలెక్టర్‌కు ఐదు ఫిర్యాదులు

జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్‌కు ఐదుగురు తమ సమస్యలను విన్నవించినట్లు డిప్యూటీ కలెక్టర్ శ్యాం ప్రకాశ్ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 10:30నిమిషాల వరకు డయల్ యువర్ కలెక్టర్ నిర్వహించారు. కోరుట్ల మండలం జోగినపల్లి గ్రామానికి చెందిన మహేష్‌రావు సాదాబైనామా గురించి, మేడిపల్లి మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన మేకల నర్సయ్య గొర్రెల షెడ్డు మంజూరు చేయాలని ఫోన్‌లో డిప్యూటీ కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన కట్కూరి హన్మయ్య సబ్సిడీ ట్రాక్టర్ మంజూరు చేయాలని, మెట్‌పల్లి మండలం కోనారావుపేటకు చెందిన గంగు జమీన్‌బందీ అమలు చేయాలని, ధర్మపురికి చెందిన శ్రీనివాస్ ఆర్టీఐ ప్రకారం అధికారులు వివరాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ అరుణశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

OFFICE OF THE KARIMNAGAR MUNICIPAL CORPORATION

Ph. No. 0878-2243438, Fax No. 0878-2240624
Email : knrcmnr@rediffmail.com

'e' Procurement 1st Re-Call Tender Notice

No.8044/MCK/E1/2017-18 Date : 21-08-2017

Name of Work : 1) For arrangements of Vinayaka Nimajjanam 3Nos works arrangement Estimate Municipal general Fund 2) Temporary lighting arragnement Estimate cost of Rs. 4.00 Lakhs under Municipal General Fund

Bid Document Downloading Start Date	:	21-08-2017 - 05.00 PM
Bid Document Downloading End Date	:	23-08-2017 - 03.00 PM
Last Date & Time for Receipt of Bids	:	23-08-2017 - 04.00 PM
Technical Bid opening date & Time	:	23-08-2017 - 05.00 PM

Further details can be seen at on www.eprocurement.gov.in website.

Sd/- Commissioner, Karimnagar Municipal Corporation

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

వర్కర్స్ కావలెను

త్వరలో ప్రారంభం కానున్న లేడీస్ రెడిమేడ్ & డ్రెస్ మెటీరియల్స్ షాపులో పనిచేయడానికి లేడీ వర్కర్స్, లేడి హెల్పర్స్ కావలెను. సంప్ర : వాసవి స్ట్రీట్, కరీంనగర్. సెల్ : 9247300582, 9347029077

AJK-391190

BUSINESS OFFER

★ గ్లోబల్ కంపెనీలో పనిచేయుటకు మీ ఏరియాలో ఉంటు వారం వారం ఫుల్ టైం, ఆఫ్ టైం చేసి అధిక ఆదాయం సంపాదించే సువర్ణావకాశం అందరూ అర్హులు సం.ప్ర: 9705847111, 9705843111

AJM -393667

LOANS

★ DHPPL NBFC Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, **Contact:7087000606**

AJH-281

పర్సనల్ లోన్స్

★ Govt, Pvt ఉద్యోగస్తులకు పర్సనల్ లోన్స్ ఇవ్వబడును మరియు బిజినెస్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, Housing లోన్స్, పర్చేసింగ్ లోన్స్, కన్‌స్ట్రక్షన్ లోన్స్ మరియు వ్యవసాయ (అగ్రికల్చర్స్) మార్టిగేజ్ లోన్స్ ఇవ్వబడును.HNK Cell: 7036139928

AJW-911

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్



సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

ఆ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11274

బ్రాంచ్ మేనేజర్ : 99854 11271

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

జిల్లాలో 77లక్షల మొక్కలు నాటాం : కలెక్టర్



వివరాలు తెలుపుతున్న లెక్టర్ శరత్

ధర్మపురి: జగిత్యాల జిల్లాలో 77 లక్షల మొక్కలు నాటినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 1.32 కోట్ల మొక్కలు నా టాలని లక్ష్యం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో 95 శాతం ఉపాధి హామీ పథకం కింద అనుసంధానం చేసినట్లు తెలిపారు. ప్రతి మొక్కకు నీరు పోసి సంరక్షించే కూలీకి నెలకు రూ.5 చెల్లిస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి శివారులో గల అటవీ భూముల్లో నరసింహ వనంలో 40 వేలు మొక్కలు, అటవీ ప్రాంతాల్లో 30 లక్షలు, ఎక్సైజ్ శాఖ పక్షాన 11 లక్షలు ఈత మొక్కలు, ఇంటి పరిసరాల్లో 17 లక్షలు, రైతులు 16 లక్షలు మొక్కలు నాటుతున్నట్లు ఆయన వివరించారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

కథలాపూర్: మండలంలోని పోతారంలో ఆదివారం రాత్రి కల్లూరి మల్లేశం అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. రెండెకరాల్లో రైతు పంట వేసుకోగా చేతికొచ్చే దశలో ఉంది. పందులు పంటను ధ్వంసం చేయడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతు కోరుతున్నాడు.

ఏడుగురి అరెస్ట్

వెల్గటూర్: మండలంలోని స్తంభంపెల్లిలో ఈ నెల 7న కోడిపందేలు ఆడుతూ తప్పించుకొన్న ఏడుగురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కొందరు అదే రోజు దొరకగా వారిని అదుపులోకి తీసుకున్నారు. తప్పించుకొన్న మరి కొందరిని సోవవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

డీసీఈబీలో విద్యార్థుల వివరాలు అందజేయాలి

జగిత్యాల అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థుల వివరాలను డీసీఈబీ కార్యాలయంలో సమర్పించాలని డీఈఓ ఎస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. అలాగే సంగ్రహాణాత్మక మూల్యాంకనం 1, 2 ఫీజులను వెంటనే చెల్లించాలన్నారు. డీసీఈబీకి ఫీజులను జగిత్యాలలోని ఆక్సిస్ బ్యాంక్‌లోని ఖాతా నెం.916010061766726కు చాలన్ ద్వారా లేదా డీసీఈబీ జగిత్యాల పేరున డీడీ చెల్లించాలన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి. అజయ్ కుమార్
ఇ-మెయిల్ ID : ajay.t.kumar@sbi.co.in
మొబైల్ నం.: 9701368904, ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్): 040-23147107

చిరునామా నం. 3-4-1013/ఎ, 1వ అంతస్తు, కమ్యూనిటీ అమెనిటీ సెంటర్, TSRTC బస్ స్టాండ్ కాచిగూడ, హైదరాబాద్-500027,
E-mail ID: sbi.18359@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిర & చరాస్తుల అమ్మకం. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక" పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ కేసులలోని చార్జ్ చేయబడిన ఆస్తి ఇ-వేలం(SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

రుణగ్రహీత (ల) పేరు: **M/s. శ్రీ వెంకటేశ్వర గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్** (గతంలో **M/s. ధాత్రీ (Dathrie) గ్రానైట్స్ లిమిటెడ్** ఇ.నం. 3-18/211/ఐ2, యశోదా నిలయం, ప్రగతి నగర్, రామంతపూర్, హైదరాబాద్ - 500013.

హామీదారుల పేర్లు: **(1) శ్రీ ఆర్.మహేందర్ రావు తండ్రి శ్రీ ఆర్. వెంకట్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(2) శ్రీ ఆర్.మనోహర్ రావు తండ్రి శ్రీ ఆర్.వెంకట్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(3) శ్రీ జి. నవీన్ కుమార్ తండ్రి శ్రీ జి. సుధాకర్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(4) శ్రీమతి జి. సువర్ణ భర్త శ్రీ జి. సుధాకర్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507003. **(5) శ్రీమతి గోరుకంటి కవిత,** ఇ.నం. 5-60, గొల్లగూడెం రోడ్డు, మధురానగర్ కాలనీ, రోడ్డు నం.10, ఖమ్మం - 507 003. **(6) శ్రీమతి పి. జ్యోతి భర్త శ్రీ పి. పవన్ కుమార్,** డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామ నగర్, సికింద్రాబాద్ - తెలంగాణ - 500011. **(7) శ్రీమతి ఆర్. జయశ్రీ భర్త శ్రీ ఆర్.మనోహర్ రావు,** డి.నం. 4-2-151/2బి, శ్రీనివాస నగర్, ఖమ్మం, తెలంగాణ - 507003. **(8) శ్రీ పి. పవన్ కుమార్ తండ్రి శ్రీ సత్యనారాయణ,** డి.నం. డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామ నగర్, సికింద్రాబాద్ - తెలంగాణ - 500011. **(9) కుమారి పి. జాహ్నవి తండ్రి శ్రీ పి.పవన్ కుమార్,** డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామ నగర్, సికింద్రాబాద్ - తెలంగాణ - 500011. **(10) శ్రీ ఎం. వెంకటేశ్ గౌడ్ తండ్రి శ్రీ ఎం.సి. ఆగం గౌడ్,** డి.నం. 1-8-153, మెయిన్ రోడ్డు, నారాయణఖేడ్, మెదక్ జిల్లా, తెలంగాణ - 502286. **(11) శ్రీమతి ఆర్. సుమన భర్త శ్రీ ఆర్. రమేష్ బాబు,** డి.నం. 2-3-53, గాంధీగంజ్, ఖమ్మం, తెలంగాణ - 507101, **(12) శ్రీ జి. సుధాకరరావు తండ్రి స్వర్గీయ జి. రాజేశ్వర్ రావు,** డి.నం. 4-2-151/2బి, శ్రీనివాస నగర్, వార్డు నం. 24, ఖమ్మం, తెలంగాణ - 507101. **(13) శ్రీమతి ఆర్. ఉషా రాణి భర్త ఆర్. మహేందర్ రావు,** డి.నం. 4-2-151/2బి, శ్రీనివాస నగర్, వార్డు నం. 24, ఖమ్మం, తెలంగాణ - 507101 **(14) శ్రీ జి.రంగారావు తండ్రి జి. నారాయణ రావు,** డి.నం. 3-277/2, శ్రీనగర్ కాలనీ, కోదాడ, నల్గొండ, తెలంగాణ - 522660. **(15) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగా రావు,** డి.నం. 3-277/2, శ్రీనగర్ కాలనీ, కోదాడ, నల్గొండ, తెలంగాణ - 522660. **(16) శ్రీ కందుల వెంకటరామయ్య తండ్రి శ్రీ జి. నర్సయ్య,** డి.నం. 6-14, వెంకటాపురం, ముదిగొండ, ఖమ్మం - 507158, **(17) శ్రీ అరుట్ల శ్రీనివాసా చార్యులు తండ్రి శ్రీ ఎ.శేషా చార్యులు,** డి.నం. 3-2-47, ఇందిరా నగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507101, **(18) శ్రీ అరుట్ల శ్రీరామ్ తండ్రి శ్రీ ఎ. శ్రీనివాసా చార్యులు,** డి.నం. 3-2-47, ఇందిరా నగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507101, **(19) శ్రీ జె. సంపత్ రావు తండ్రి శ్రీ జె. బుచ్చి గోపాల రావు,** డి.నం. 10-4/3, పివిఎస్ కాలనీ, మల్కాజిగిరి, హైదరాబాద్.

అస్తి/లను విక్రయించి రాబట్టుకొనవల్సిన బకాయి మొత్తాలు: 30.06.2017 నాటికి రూ. 29,53,80,849/- (రూపాయిలు ఇరవై తొమ్మిది కోట్ల యాభై మూడు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది మాత్రమే) **+ 01.07.2017 నుండి వర్తింపుతో** దాని పై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు వగైరా, **NPA తేది: 28.10.2015** డిమాండ్ ప్రకటన తేది: **30.10.2015**

స్థిరాస్తుల షెడ్యూలు

1) (ఎ) **M/s. శ్రీ వెంకటేశ్వర స్టోన్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీమతి ఆర్. జయశ్రీ, భర్త ఆర్. మనోహర్ రావుకు చెందిన **డాక్యుమెంట్ నం. 2209/2012 తేది: 11.07.2012** ప్రకారం తెలంగాణ, కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం, ఆసిఫ్ నగర్ గ్రామ పంచాయతీ వద్ద సర్వే నం. 130లో 0.30 గుంటల విస్తీర్ణం గల మెట్ట భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** శ్రీ వెంకటేశ్వర మినరల్స్ భూమి, **ఉత్తరం:** శ్రీరామ్ రెడ్డి భూమి, **దక్షిణం:** శ్రీ వెంకటేశ్వర స్టోనెక్స్ భూమి.

(బి) **M/s. శ్రీ వెంకటేశ్వర మినరల్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీమతి ఆర్. ఉషా రాణి, భర్త ఆర్. మనోహర్ రావుకు చెందిన **డాక్యుమెంట్ నం. 2208/2012 తేది: 11.07.2012** ప్రకారం తెలంగాణ, కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం, ఆసిఫ్ నగర్ గ్రామ పంచాయతీ వద్ద ఎ. 1.03 గుంటల మొత్తం విస్తీర్ణంతో సర్వే నం. 127/బిలో ఎ. 0.16 గుంటలు మరియు సర్వే నం. 128లో ఎ. 0.11 గుంటలు విస్తీర్ణం గల భూమి మరియు సర్వే నం. 129లో ఎ. 0.16 గుంటలు, సర్వే నం. 130లో ఎ.0.30 గుంటలు విస్తీర్ణంగల మెట్ట భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** శ్రీ వెంకటేశ్వర స్టోన్స్ భూమి, **పశ్చిమం:** డి. తిరుపతి భూమి, **ఉత్తరం:** టి. శ్రీరామ్ రెడ్డి భూమి, **దక్షిణం:** శ్రీ వెంకటేశ్వర స్టోనెక్స్ & ఇతరుల వ్యవసాయ భూములు.

రిజర్వు ధర: రూ. 33,00,000/-	**బయానా: రూ. 3,30,000/-**	**సమయం: మ॥ 2.00 గం.ల నుండి మ॥ 3.00 గం.ల వరకు**
ఇ-వేలం తేది: 07.09.2017	ఆస్తుల తనిఖీ: ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పని రోజున	
KYC డాక్యుమెంట్లతో పాటు బయానాతో బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేది: 05.09.2017న సా॥ 5.00 గం.ల వరకు		
బిడ్ గుణాంకం	రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) అమ్మకం పూర్తగునంత వరకు ప్రతి దానికి ఐదు నిమిషాల ఆటో టైమ్ విస్తరణతో	
బయానా చెల్లింపు	SBI, SAM బ్రాంచ్ II, కాచిగూడ, హైదరాబాద్, బ్రాంచ్ కోడ్ 18359, IFSC కోడ్- SBIN0018359తో A/c నం. 35754829917 జమకు "SBI, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ బ్రాంచ్" పేరున EFT/NEFT/RTGS ఐడిటీ ద్వారా డిపాజిట్.	

ఇ-వేలం నియమ, నిబంధనలు :

1) ఇ-వేలము "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు " ఏది ఉంటే అదే ప్రాతిపదికపై" "ఆన్‌లైన్"లో నిర్వహించబడును. వెబ్ పోర్టల్ www.bankeauctions.com వద్ద బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడరు M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వేలము నిర్వహించబడును. ఇ-వేలము బిడ్ ఫారము, డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకపు సాధారణ నియమ, నిబంధనలు కలిగియున్న ఇ-వేలము టెండరు డాక్యుమెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.bankeauctions.com & www.sbi.co.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తులపై ESICచే జారీ చేయబడిన డిమాండ్ ప్రకటన మరియు తెలియపరచిన బాకీల రుణభారాలు & సెంట్రల్ ఎక్సైజ్ జారీ చేయబడిన డిమాండ్ ప్రకటన మినహా ఎట్టి బాకీల రుణ భారములూ లేవు. అయినప్పటికీ తమ బిడ్ల దాఖలు చేయుటకు ముందుగా ఆస్తికి సంబంధించి క్లెయిములు/హక్కులు/బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తులకు సంబంధించి బాకీల రుణభారాలు, ఆస్తుల టైటిల్ గురించి ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా తమ స్వంత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన బ్యాంకు ప్రాతినిధ్యమునకు అంగీకరించినదిగా మరియు ఎట్టి బాధ్యతను చేపట్టుటకు అంగీకరించినట్లుగా భావించబడరాదు. బ్యాంకునకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో రానున్న అన్ని బాకీల రుణ భారములతో ఆస్తి విక్రయించబడుచున్నది. ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏ విధంగానూ బాధ్యులు కాజాలరు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దిష్ట షరతులు/నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది.
4) ఆస్తులు రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. అత్యధిక బిడ్డరు అమ్మకం రోజున వెంటనే బయానాతోసహా అమ్మకం ధరలో 25% చెల్లించాలి మరియు అమ్మకం యొక్క 15వ రోజున లేదా ఆలోగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఒప్పందం వ్రాసుకొన్న మరియు మొత్తంగా పొడిగించినట్టి కాలంలోగా మిగిలిన అమ్మకం ధరను చెల్లించాలి. కృతార్థుడైన బిడ్డరు మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనచో ఇప్పటికే చెల్లించిన పూర్తి మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి వేలంకు ఉంచబడును. విఫలుడైన బిడ్డరు ఆస్తి/మొత్తానికి సంబంధించి ఎలాంటి క్లెయిం/హక్కు కలిగి ఉండరు.
5) కృతార్థుడైన బిడ్డరు యొక్క బయానా (EMD) అమ్మకపు ప్రతిఫలం భాగం నిమిత్తం నిలిపివుంచబడుతుంది మరియు కృతార్థులుకాని బిడ్డర్ల యొక్క బయానా వాపసు చేయబడుతుంది. బయానా ఎట్టి వడ్డీ కలిగి ఉండదు.
6) ఇ-వేలం తేదీకి ముందుగా కాగోరు అర్హతగల బిడ్డర్లు M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. అధీకృత అధికారి/బ్యాంకు లేదా M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏదేని ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్య/విద్యుత్ అంతరాయం/ఏదేని ఇతర సాంకేతిక కారణాలు/వైఫల్యాలకు మొదలగువాటికి బాధ్యత వహించదు. ఇటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించేందుకు ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనేందుకు తగినంత పవర్ బ్యాకప్ మొదలగువాటితో వారు సాంకేతికంగా సదుపాయాలు సమకూర్చుకున్నట్లు రూఢీ చేసుకోవలసిందిగా కోరబడుచున్నారు.
7) కొనుగోలుదారు వర్తించే స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంపు డ్యూటీ/బదిలీ చార్జీలు, రుసుము మొ॥నవి మరియు ఎవరికైనా బకాయిపున్న చట్టబద్ధ/చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, మదింపు చార్జీలు, రుసుములు మొదలగునవి అన్నీ కూడా భరించాలి.
8) అధీకృత అధికారి/బ్యాంకు అత్యధిక ఆఫరు అంగీకరించుటకు బద్ధులు కారు మరియు ఏదేని లేదా అన్ని ఆఫర్(ల)ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా ఇ-వేలం నిలిపివుంచేందుకు/వాయిదావేసేందుకు/ రద్దుచేయుటకు లేదా ఎట్టి కారణం తెలుపకుండా ఏ దశలోనైనా వేలం ప్రొసీడింగ్స్ నుండి ఏదేని ఆస్తి లేదా దాని లోని భాగం ఉపసంహరించుటకు సంపూర్ణ హక్కు కలిగివున్నారు.
9) అమ్మకం సర్టిఫికేట్ కొనుగోలుదారు(లు)/దరఖాస్తుదారు(ల) పేరున మాత్రమే జారీచేయబడుతుంది మరియు ఏ ఇతర పేర్లపై జారీచేయబడదు.
10) ఈ విక్రయం ఆదాయం పన్ను చట్టంలోని సెక్షన్ 194-IA ప్రొవిజన్ల క్రింద ఉంటుంది.
11) ఏదేని స్పష్టీకరణల లేదా తదుపరి వివరాల కొరకు, అమ్మకం ఇతర వివరాలకు సంబంధించి కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, 1వ అంతస్తు, కమ్యూనిటీ అమెనిటీ సెంటర్, TSRTC బస్టాండ్, కాచిగూడ, హైదరాబాద్-500027, T.S, ఫోన్ నం.040-23147107ని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రికొల్యూషన్ ఏజెంట్, M/s. తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ, హైదరాబాద్. టెలిఫోన్ నం.040-24062345, సెల్ నం.99512 43449, 93475 44200 కూడా సంప్రదించవచ్చును. & బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బిల్డింగ్ నం. 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్ -2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గావ్, హర్యానా-122015. వేలం విధానంపై ఏదేని సమాచారం కొరకు హెల్ప్‌లైన్ నం. +91-120-4302020/21/22/23/24, +91-9700333933, ఇమెయిల్ ID:support@bankeauctions.com మరియు bikkina.gandhi@c1india.com ను సంప్రదించగలరు.

గమనిక : ఇ-వేలము తేదీకి ముందుగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన తెలుపబడిన తేదీన ఆస్తుల ఇ-వేలపు అమ్మకము నిర్వహించబడునని సదరు రుణము యొక్క రుణగ్రహీత/హామీదారులకు కూడా ఇది ప్రకటన.

తేది: 19.08.2017, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

24న సామాజిక తనిఖీ ప్రజా వేదిక

వెల్గటూర్: ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన 9వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను 24న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పురుషోత్తంరావు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో 2016 జూన్ 1 నుంచి 2017 మార్చి 31 వరకు చేపట్టిన పనులపై ఈ నెల 16 నుంచి 22 వరకు సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. సామాజిక తనిఖీ తుది నివేదికను సమర్పించుటకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 24న ఉదయం 9 గంటలకు ప్రజా వేదికను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు విధిగా పాల్గొని ప్రజా వేదికను విజయవంతం చేయాలని కోరారు.

ఈ బ్రిడ్జిని నిర్మించేదెప్పుడు ?

- నిలిచిన ఆర్టీసీ బస్సు సౌకర్యం
- రాకపోకలు లేక ప్రజల ఇక్కట్లు

మల్యాల : గత ఏడాది సెప్టెంబర్‌లో ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్‌కు గండి పడటంతో నీటి ఒత్తిడితో కూలిపోయే స్థితికి చేరుకున్న మ్యాడంపెల్లిలోని వంతెన నెల రోజుల క్రితం పూర్తిగా కూలిపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. జగిత్యాల, పెగడపల్లి మండలాల మధ్య గల మల్యాల మండలం మ్యాడంపెల్లి మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు. అయితే బ్రిడ్జి కూలడంతో దానిపై నుంచి వాహనాలు రాకపోకలను నిలిపివేశారు. నడిచి వెళ్లడం, ద్విచక్ర వాహనాల వరకే పరిమితం చేయగా ఆయా మండలాల ప్రయాణికులతో పాటు గ్రామ ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. గ్రామం నుంచి పట్టణాలకు వెళ్లే ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల నుంచి జాబితాపూర్, బీబీరాజ్‌పల్లి నుంచి మ్యాడంపెల్లి మీదుగా పెగడపల్లి మండలం బతికపల్లి, పెగడపల్లి వరకు రెండు ఆర్టీసీ బస్సులు నిత్యం నడిచేవి. వీటితో ఆయా మండలాల ప్రజలకు, విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. అయితే బ్రిడ్జి కూలడంతో ఆ బస్సులను జగిత్యాల నుంచి మల్యాల మీదుగా పెగడపల్లికి నడుపుతుండటంతో ఆర్టీసీకి 75 కిలో మీటర్ల మేర అదనంగా


శిథిలమైన బ్రిడ్జి


కూలిన బ్రిడ్జి

దూరం పెరగగా, ఆ గ్రామస్తులకు మాత్రం ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు.

టెండర్ పూర్తయినా ప్రారంభానికి నోచుకోని పనులు..

మ్యాడంపెల్లి గ్రామంలో కూలిపోయిన వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.44 లక్షలు మంజూరు చేసింది. కొన్ని రోజుల క్రితం టెండర్లు కూడా పూర్తయ్యాయి. అయితే సదరు కాంట్రాక్టర్ మాత్రం పనులను ప్రారంభించడం లేదు. దీంతో పనులు ప్రారంభించకపోవడాన్ని నిరసిస్తూ కొన్ని రోజుల క్రితం యువకులు, విద్యార్థులు కూలిన వంతెన వద్ద ఆందోళన కూడా నిర్వహించారు. పనులు ప్రారంభించాలని డిమాండ్ చేసినప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారు.

పనులు ప్రారంభించాలి..

ముదుగంటి సంధ్యారాణి, సర్పంచ్

గ్రామంలో వంతెన కూలి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్రామంలోని బస్సులు రాకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాయి. పనులను వెంటనే ప్రారంభించి బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి.

పర్యావరణ మట్టి గణపతుల తయారీ


సత్యనారాయణ

కొడిమ్యాల: ఒక వైపు పర్యావరణ పరిరక్షణ మరో వైపు జీవనోపాధి కోసం మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన వీరబత్తిని సత్యనారాయణ ఈ నెల 25న నిర్వహించుకునే వినాయక చవితి పండుగకు మట్టి గణపతులను తయారు చేస్తున్నాడు. పూడూర్ గ్రామంలోని బీడీ కంపెనీలో పనులుచేస్తూ చవితి పండగకు రెండు నెలల ముందునుంచే మట్టి గణపతులను తయారు చేస్తున్నాడు. 30 రూపాయల నుంచి150 రూపాయల వరకు వివిధ రకాల సైజులలో ఐదు రకాల మట్టి గణపతులు అమ్ముతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి సంవత్సరం మండపాలకు ఉచి తంగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపాడు. ప్రతి సంవత్సరం 800 నుంచి 1,000 వరకు మట్టి గణపతులను తయారు చేసి అమ్ముతాన్నాడు. ప్రజలను చైతన్యవంతులను చేయటానికి మట్టి గణపతులను తయారు చేస్తున్నట్లు వారు తెలిపారు. మట్టి గణపతులు అవసరమున్న వారు 9441758310కు ఫోన్ చేయాలని కోరారు.

టార్గెట్ కోసం చెరువులో హరితహారం

మల్యాల : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా టార్గెట్ కోసం ఈజీఎస్ సిబ్బంది చెరువులో మొక్కలు నాటారు. మల్యాల మండలం తాటిపెల్లి గ్రామ పరిధిలో గల పెద్ద చెరువులో మత్తడి పక్కన హరితహారం కింద ఈజీఎస్ ఆధ్వర్యంలో ఇటీవల 2వేల మొక్కలు నాటారు. టార్గెట్ కోసం చెరువులో మత్తడి వద్ద మొక్కలు నాటడం పట్ల పలువురు విచిత్రంగా పేర్కొంటున్నారు. టార్గెట్ పూర్తి కోసం చెరువులలో మొక్కలు నాటడం విస్మయానికి గురిచేస్తోంది.

శిఖం భూములను కబ్జాల నుంచి కాపాడాలి

బుగ్గారం: మండల కేంద్రంలో సోమవారం గోపులాపూర్ గ్రామానికి చెందిన రైతులు చిర్రంచకోట శివారు పల్లకుంట చెరువు శిఖం భూములు కబ్జాలకు గురవుతున్నాయని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ చెరువు శిఖం భూమిలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా జేసీబీలతో బావులు తవ్వుతున్నారని, భూమి కబ్జా వల్ల పశువులకు మేతకు ఇబ్బంది అవుతుందని, నీళ్లు నిలువ లేని స్థితిలో చెరువు గురి అవుతుందని, కబ్జా చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ని కోరారు.

మొక్కల సంరక్షణ గ్రామ నోడల్ అధికారులదే

పెగడపల్లి: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను బతికించాల్సిన బాధ్యత గ్రామ నోడల్ అధికారులదేనని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులు, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో హరితహారంపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ జయశీల, ఏపీవో వేణు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

మల్యాల : మండలంలోని వరద కాలువ 73వ కి.మీ. రాయి వద్ద చేపట్టనున్న పంపుహౌజ్ పనులకు అధికారులు 22 ఎకరాల 18 గుంటల భూమిని సేకరించగా, భూ నిర్వాసితులకు సోమవారం రాత్రి జగిత్యాల ఆర్డీవో జి.నరేందర్ పరిహారంను అందజేశారు. ఎకరానికి 10 లక్షల చొప్పున 32 మంది రైతులకు పరిహారపు చెక్కులను అందజేశారు. అయితే అధికారులు తమకు ఎకరానికి 11.50 లక్షలు, అదనంగా పంటకు 1.50 లక్షలు ఇస్తామని చెప్పి కేవలం 11.50 లక్షలే చెల్లిస్తున్నారని, కోల్పోయిన భూమికి సగం భూమి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని అధికారులు మాట తప్పుతున్నారని కొందరు రైతులు ఆరోపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీహరిరెడ్డి ఉన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈవో

కొడిమ్యాల : నల్లగొండలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎంఈవో వెంకటేశ్వర్‌రావు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య సేవల కోసం బీజేపీ రాస్తా రోకో-ధర్నా

ధర్మపురి: నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి వైద్య సేవలు అందించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో నేరెళ్ల జాతీయ రహదారిపై సోమవారం రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. దీంతో రహదారి ఇరువైపుల వాహనాలు నిలిచి పోయాయి. పీహెచ్‌సీలో అన్ని సౌకర్యాలు ఉన్నా, వైద్యులు, సిబ్బంది లేరని తెలిపారు. వైద్య సేవలు అందిస్తే ఏడు గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని వివరించారు. ఎస్ఐ రామక్రిష్ణ, సిబ్బంది చేరుకుని రాస్తారోకో విరమింపజేశారు. కార్యక్రమంలో వైకుంఠం, నాయకులు చంద్రశేఖర్ శ్రీనివాస్, బీజేపీ, లక్ష్మణ్, అశోక్, నేతలు లచ్చన్న,రమేష్,శేఖర్, రాజశేఖర్, లక్ష్మీరాజం, శివ, గణేష్, కళ్యాణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కిషన్‌రావుపేటలో గ్రామ సభ

వెల్గటూర్: కిషన్‌రావుపేట గ్రామంలో సోమవారం ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో 22 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన 15 పనులకు ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, డీఆర్పీ మనోజ్ పాల్గొన్నారు.

ఏడుగురి వ్యక్తుల అరెస్ట్

వెల్గటూర్: స్తంభంపెల్లిలో ఈ నెల 7న కోడిపందేల ఆట ఆడుతూ తప్పించుకొన్న ఏడుగురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు తెలిపారు. కొందరిని అదే రోజు అదుపులోకి తీసుకున్నారు. తప్పించుకొన్న మరికొందరిని సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రజావాణి

బుగ్గారం: సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఏంఆర్ఐ తిరుపతి, వీఆర్వోలు అశోక్, నర్సయ్య పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానానికి నోటీస్

మల్యాల: మల్యాల ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మాణం కోసం వార్డు సభ్యులు ఎంపీడీవో శ్రీనివాస్‌మూర్తికి వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయితీ పాలకవర్గంలోని 16 మందికిగాను 12మంది వార్డు సభ్యులు అవిశ్వాసం కోసం ఎంపీడీవోను కోరారు. సమావేశం ఏర్పాటు చేసి అవిశ్వాస తీర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వీఆర్వోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్యాల: తమ పేరిటగల భూమిని తాము అమ్మనప్పటికీ వీఆర్వో ఇతరుల పేరిట మార్పిడి చేశారంటూ మండలంలోని గొర్రెగుండంకు చెందిన గుర్రం రాజమ్మ అనే మహిళ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తమ భూమిలో 10 సంవత్సరాలుగా మామిడితోట ఉందని, 1బి కంప్యూటర్ పహణిలో మాపేరు ఉన్నప్పటికీ, పహణిలో మార్పిడి చేసిన వీఆర్వో పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఆగస్టు 24 న స్పాట్ కౌన్సెలింగ్

ధర్మపురి: మగ్గిడి ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం 24 న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ముత్యపు బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ శరత్

ధర్మపురి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యల గురించి దరఖాస్తులు స్వీకరించారు. వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు నేరుగా వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యల గురించి 7 దరఖాస్తులు సమర్పించారు. ఇందులో 4 భూ వివాదాలు, 2 రేషన్‌కార్డులు, ఒకటి సివిల్ సంబంధిత దరఖాస్తులు ఉన్నాయి. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పంచాయితీ అధికారి రాజన్న, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుగంధిని, డీఆర్‌డీఏ ఏపీవో సంపత్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీడీవో శశికళ, ఏవో జ్యోతిర్మయి, ఈవోపీఆర్‌డీ శ్రీధర్, పీఆర్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యుఎస్, ట్రాన్స్‌కో ఏఈఈలు ముకరం, సతీష్, వివేకానంద, మహేందర్, ఎంఈవో రాజమహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న గంగ మల్లేశం

పెగడపల్లి :బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతానికి కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల గంగమల్లేశం పేర్కొన్నారు. సోమవారం నామా పూర్, నర్సింహనిపేట, మ్యాక వెంకయ్యపల్లి గ్రామాల కార్యకర్తల సమావేశం నామాపూర్‌లో జరిగింది. సందర్భంగా గంగ మల్లేశం పార్టీ పటిష్టతకు ఒక్కో బూత్‌కు శక్తి కేంద్రాల అధ్యక్షులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గంగుల కొమురెల్లి, పలుమారు విజయ్‌యాదవ్, సంకిటి రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కోట మల్లేశం, బొజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకాలు తప్పనిసరి వేయించాలి


వ్యాక్సినేషన్ వేస్తున్న సిబ్బంది

గొల్లపల్లి: గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం బీబీరాజ్ పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో మీజిల్స్ రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమంను సర్పంచ్ దొనకొండ శేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మాలోతు భామ నాయక్, ఉప సర్పంచ్ దాసరి శంకరయ్య, హెచ్ఎం పవన్ కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ దొనకొండ మంజుల, ఏఎన్ఎమ్ బొట్ల పుష్ప, ఆశా కార్యకర్త గంగాజల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి 25 వేల విరాళం

గొల్లపల్లి : శ్రీరాములపల్లె శ్రీ దుర్గా భవాని ఆలయ అభివృద్ధికి జిల్లా ప్రధానాసుపత్రి సూపరిండెంట్ డా. అశోక్ కుమార్ రూ. 25 వేల విరాళంను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిష్టంపేట రమేష్ రెడ్డికి సోమవారం అందజేశారు. విరాళం అందజేసిన అశోక్ కుమార్‌కు రమేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రెవెన్యూ రికార్డుల శుద్ధికరణ

గొల్లపల్లి: శ్రీరాములపల్లె, బీబీరాజ్‌పల్లె, దట్నూర్, చెందోళి, వెన్గుమట్ల, లొత్తునూర్, వెంగళాపూర్, అగ్గిమల్ల, గొల్లపల్లి గ్రామాల్లో రెవెన్యూ శుద్ధికరణ కార్యక్రమంను నిర్వహించారు.

సమస్యల వలయంలో సింగాపూర్

● అనుబంధ గ్రామంలో తిష్టవేసిన సమస్యలు

మెట్‌పల్లి: పట్టణ అనుబంధ గ్రామమైన సింగాపూర్‌లో పలు సమస్యలు తిష్టవేశాయి. కనీస వసతులు లేకపోవడంతో పల్లె వాసులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. రహదారులు, మురికికాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో మురికి కాలువలు ప్రణాళిక బద్ధంగా లేకపోవడం వల్ల పారిశుధ్య సమస్య నెలకొంటోంది. సింగాపూర్‌కు వెళ్లే ప్రదాన రహదారి బురదమయంగా మారింది. విద్యార్థుల సంఖ్య సరిగా లేకపోవడంతో గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడింది. దీంతో ప్రభుత్వ పాఠశాల భవనం నిరుపయోగంగా ఉంటోంది. గ్రామంలో గల హ్యాండ్ బోరింగ్ పనిచేయడం లేదు. గ్రామ శివారులో నిర్మించిన మినీ వాటర్ ట్యాంకు పనిచేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సింగాపూర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అనుబంద గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


అస్తవ్యస్తంగా మురికి కాలువ


పనిచేయని చేతిపంపు

ప్రత్యేక నిధులు కేటాయించాలి



సింగాపూర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. పట్టణ ప్రజల మాదిరిగానే అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నాం. వసతులు కల్పించాల్సి ఉంది. నీటి సమస్యను పరిష్కరించాలి. శుద్ధమైన జలాన్ని సరఫరా చేయాలి.

- నర్సయ్య, వృద్ధుడు, సింగాపూర్

సమస్యలను పరిష్కరించాలి



అనుబంద గ్రామమైన సింగాపూర్‌లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలి. ఇందుకొరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. రహదారులు, మురికి కాలువలు, విద్యుత్, వైద్యం తదితర వసతులను మరింత మెరుగుపరచాలి.

- నర్సు, వృద్ధురాలు, సింగాపూర్

విస్తృతంగా తట్టు, రూబెల్లా టీకాల పంపిణీ


మెట్‌పల్లిలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

మెట్‌పల్లి: పట్టణంలోని 9వ వార్డులో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రూబెల్లా టీకాలను పంపిణీ చేశారు. విద్యార్థుల్లో వచ్చే వ్యాధులను నియంత్రించడానికై ప్రభుత్వం టీకాలను పంపిణీ చేస్తోందని వార్డు కౌన్సిలర్ గైని లక్ష్మీ - శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

మెట్‌పల్లి మండలం వెంకట్రావుపేట గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు తట్టు, రూబెల్లా టీకాల పంపిణీ నిర్వహించారు. కళాశాలలో సుమారు 100 మంది విద్యార్థులకు టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, అధ్యాపకులు ఆడెపు రమేశ్, బూర్ల నరేశ్, దొంతుల పవన్ కుమార్, వెంకటరమణ, మురళీ, సందీప్, వెంకన్న, దేవేం దర్‌తో పాటు పలువురు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

భూకబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు


వినతిపత్రం అందిస్తున్న లక్ష్మణ్

ఇబ్రహీంపట్నం: మండలంలోని రాజేశ్వర్ రావుపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 235 నంబర్‌లో గల తమ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన అమ్ముల లక్ష్మణ్ సోమవారం మెట్ పల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ శరత్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వం దళితులకిచ్చిన నీరటి భూమిని కొందరు తమకు తెలియకుండా కబ్జా చేశారని ఫిర్యా దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందించి మా భూమి మాకు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

- మెట్‌పల్లి తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: గ్రామంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూసర్వే శుద్ధికరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీ ల్దార్ సుగుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని సత్యకపల్లిలో నిర్వహిస్తున్న భూసర్వే శుద్ధికరణ సర్వేను తహసీల్దార్ తనిఖీ చేశారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా శుద్ధికరణ సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ మహమూద్, సర్పంచ్ ఆరేళ్ల రాజాగౌడ్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ మిట్టపల్లి లింగారెడ్డి, వీఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణికి మూడు దరఖాస్తులు

మల్లాపూర్: మల్లాపూర్‌లో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. ప్రతీ సోమవారం జరిగిన ప్రజావాణిని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

సమగ్ర సర్వేను సద్వినియోగించుకోవాలి

మల్లాపూర్: రైతులు సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజేశ్వర్, డిప్యూటి తహసీల్దార్ వకీల్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సర్వే జరుపుతున్నారు. భూసంబంధిత ఆర్జీలను సమర్పించారు. పహణీ శుద్ధీకరణను వినియోగించుకోవాలన్నారు. రైతులు తమ భూముల వివరాలను సిబ్బందికి వివరించాలన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి...

మెట్‌పల్లి: ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని భారత సురక్షా సమితి మెట్‌పల్లి శాఖ కన్వీనర్ గుంటుక శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సురక్షా సమితి నాయకులు చిట్యాల బాలయ్య, గుంటుక గంగాదర్, దేశరాజు దేవలింగం, మంత్రి మారుతీ, గుంటుక హన్మంతు, ఆడెపు రాజేశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

- కలెక్టర్ శరత్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

మెట్‌పల్లి: అభివృద్ధికి ప్రజలు మరింత సహకరించాలని కలెక్టర్ శరత్ అన్నారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజేశ్వర్‌రావుపేట గ్రామానికి చెందిన పలువురు రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడారు. వరద కాలువ ద్వారా ఎస్సారెస్పీ నింపడానికి గానూ రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌజ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇందుకు 16.24 ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా వస్తున్న గోదావరి నీటితో ఈ ప్రాంతం మరింత సస్యశ్యామలం కానుందని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న రైతులకు పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి సబ్ కలెక్టర్, ఇన్‌చార్జీ జాయింట్ కలెక్టర్ ముషారఫ్ అలీ, వరద కాలువ ఎస్‌ఈ శ్రీకాంత రావు, ఈఈ సుధాకిరణ్, తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావుపేట గ్రామ సర్పంచ్ అమ్ముల లక్ష్మణ్, ముంపు ప్రాంతానికి చెందిన పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

● మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ

మెట్‌పల్లి: ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలని మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, డీఎస్పీ మల్లారెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హిందూ, ముస్లింలు ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకోవాలన్నారు. శాంతియుతంగా పండుగలను నిర్వహించుకొని ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. పండుగల పేరిటా అల్లర్లకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి, కోరుట్ల సీఐలు సురేందర్, రాజశేఖర్ రాజుతో పాటు పలువురు పోలీసు అధికారులు, యువ జనులు, హిందూ, ముస్లీం నాయకులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

గ్రామీణ తపాలాఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీకి సోమవారం పలువురు తపాల ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీని పలు సమస్యలను విన్నవించారు. కమలేష్ చంద్ర సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, ఎనిమిది గంటల పనివేతనం కల్పిస్తూ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, టార్గెట్ల పేరుతో అధికారులు వేదింపులను మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి గ్రామీణ తపాలా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

గోడ పత్రిక ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని స్థానిక ఏంఆర్‌సీ వద్ద సోమవారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఉద్యోగుల సామూహిక సెలవు గోడ పత్రికను ఆవిష్కరించారు. టీఎస్‌యూ టీఎఫ్ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్‌లో భాగంగా సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా భావిస్తూ గోడ పత్రికను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ మూర్తి, టీఎస్‌యూ టీఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు తులసి ఆగమయ్య, సురేష్, ఖదీర్, విజయ్, రమేష్, వేణు, శివకృష పాల్గొన్నారు.

ఘనంగా పొలాల అమావాస్య


మెట్‌పల్లిలో ప్రత్యేక పూజల్లో చేస్తున్న భక్తులు

మెట్‌పల్లి: పొలాల అమావాస్య వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు తమ నివాసాల్లో పశువులకు పూజలు చేశారు. పట్టణంలోని ఓంకారేశ్వర ఆలయంలో ఆర్యవైశ్యులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు దొంతుల రాజ్‌కుమార్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మల్లాపూర్ మండలం, ఇబ్రహీపట్నం మండలాల్లో పొలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం పొలాల అమావాస్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మట్టితో పశువుల ప్రతిమలను తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పిండి పదార్థాలను వండి నైవేద్యంగా సమర్పించారు. పశువులకు ప్రత్యేక పూజలు చేశారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

రాయికల్: రాయికల్ మండల కేంద్రంలోని మైతాపూర్ వాగు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సోమవారం పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి ఎస్సై శివకృష్ణ సూచించారు. తహసీల్దార్ చంద్రప్రకాశ్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, సర్పంచ్ తురగ రాజరెడ్డి తదితరులు ఉన్నారు.

హరితవనాల పరిశీలన

సారంగాపూర్: మండలంలోని పెంబట్ల అటవీ ప్రాంతంలో హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సోమవారం ఎంపీడీవో పుల్లయ్య, ఏపీవో శ్రీనివాస్ పరిశీలించారు. మొక్కల చుట్టూ నీరు నిల్వ ఉండేందుకు గుంతలు తీయాలన్నారు. నాటిన హరితవనాలను సంరక్షించుకునేలా ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాజు ఉన్నారు.

తల్లిదండ్రుల సమావేశం

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులపై తల్లిదండ్రుల బాధ్యతను ఉపాధ్యాయులు సమావేశంలో వివరించారు. హెచ్ఎం అమీనా నుజ్హత్, నాయకులు నక్క రవీందర్ రెడ్డి, ఎల్లాల రాజిరెడ్డి, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, శ్రీధర్, శంకరయ్య, మదన్ మోహన్, లక్ష్మణ్, రతిలాల్, వేణుగోపాల్, అజయ్‌బాబు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ నిర్మాణ స్థలం పరిశీలన

బీర్‌పూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి సోమవారం తహసీల్దార్ రాజేందర్, ఎస్సై ఆరోగ్యం, వీఆర్‌వో సంజీవ్ ఇందిరానగర్ చౌరస్తాలో 172 సర్వేనంబరు స్థలన్ని పరిశీలించారు. ఆ స్థలంలో పాకాలు వేసుకునేవారిని నిలిపివేయాలని ఆదేశించారు. ఈ స్థలం పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించిన అధికారులు 172 సర్వేలో ఉన్న భూమిని గురించి అధికారులకు నివేదిక పంపామన్నారు.

ఇంటింటికీ రెవెన్యూ సర్వే

బీర్‌పూర్: రేకుపల్లి, తుంగూర్, తాళ్ల ధర్మారం, మంగేశ్, నర్సింహునిపల్లి గ్రామాల్లో సోమవారం రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద ఉన్న పాసుపుస్తకాలు, బ్యాంక్ ఖాతా, ఆధార్‌కార్డులను పరిశీలించి సరిచేశారు. వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

నిర్మించారు.. ప్రారంభం మరిచారు..

- ప్రారంభానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- సీజనల్ వ్యాధులతో రోగుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

బీర్‌పూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో లక్షలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య కేంద్రం నిరుపయోగంగా మారింది. ఏడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడంలేదు. దీంతో బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సుమారు 15గ్రామాల ప్రజలు వైద్య సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో దోమల జ్వరాలు విజృంభించి మంచాన పడుతున్నారు. మెరుగైన వైద్య సేవలు పొందడానికి స్థోమత లేకపోవడంతో పాత మండలమైన సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్నారు. శని, ఆదివారాల్లో ఆస్పత్రి మూసి ఉండడం, మిగతా రోజుల్లో మధ్యాహ్నం 2గంటల తర్వాత ఆరోగ్య కేంద్రం మూతపడడం వంటి పరిణామాలతో రోగులు అవస్థలు పడుతున్నారు. గుట్టకింద గ్రామాల ప్రజలు సారంగాపూర్ వైద్యశాలకు రావాలంటే కనీసం మధ్యాహ్నం ఒంటిగంటవుతుంది. 24గంటల వైద్యశాలలో వైద్యాధికారి ఎప్పుడొస్తారో ఎవరికీ తెలియదని మండిపడుతున్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలో నూతన భవన పనులను కాంట్రాక్టర్ పూర్తి చేయలేదని వైద్య సిబ్బంది, పనులు పూర్తి చేశామని వారే ప్రారంభించడం లేదని కాంట్రాక్టర్ పేర్కొంటుండడంతో సతమతమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని, బీర్‌పూర్ మండల కేంద్రంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు. కనీసం సారంగాపూర్‌లో ఉన్న ఆరోగ్యకేంద్రంలోనూ రెండు మండలాల ప్రజలకు 24గంటల వైద్య సేవలు అందించే విధంగా చూడాలని పేర్కొంటున్నారు.



బీర్‌పూర్‌లోని ఆరోగ్య కేంద్రం



మూసి ఉన్న ఆరోగ్య కేంద్రం



జగిత్యాలకు వెళ్తున్నారు..

-సంతోష్‌రావు, టీడీపీ మండల అధ్యక్షుడు

చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చినా సమీపంలోని జిల్లా కేంద్రమైన జగిత్యాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇదే అదునుగా ప్రైవేట్ దవాఖానా వారు ఒక్కరోజు అడ్మిట్ చేసుకొని రూ. 3వేల నుంచి 5వేలు బిల్లు వసూలు చేస్తున్నారు. వెంటనే ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తే అందరికీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి.



ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించాలి..

-బోరె నరేష్, బీజేపీ మండల అధ్యక్షుడు

అధికారులు వెంటనే స్పందించాలి. ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించాలి. వర్షాలు కురుస్తుండడంతో దోమల ఎక్కువవుతున్నాయి. మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ఎక్కువగా వస్తాయి. ఈ సీజన్‌లోనైనా వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆరోగ్యకేంద్రం ప్రారంభించాలి.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్క నాటి నీరు పోస్తున్న ఎస్పీ

ఎస్పీ అనంతశర్మ

మేడిపల్లి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతీ ఒక్కరు తప్పనిసరి మొక్కలు నాటాలని జిల్లా ఎస్పీ అనంతశర్మ అన్నారు. సోమవారం మేడిపల్లి శివాలయ ప్రాంగణంలో, కొండాపూర్ పాఠశాలలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలని, భవిష్యత్‌లో ఉన్న స్థాయికి చేరుకుంటారని అన్నారు. చదువుతో పాటు ఆటలు, పాటలు కూడా ముఖ్యమని, ఒత్తిడికి గురికావద్దని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని, మొక్కలు నాటాలని సూచించారు. పచ్చదనం తగ్గిపోవడంతో వాతవరణ కాలుష్యం పెరిగిందని, సమయానికి వర్షలు కురువక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రాబోయే తరాలను పర్యావరణం దుష్పలితాల నుంచి కాపాడాలంటే మొక్కలను తప్పనిసరిగా నాటాలని అన్నారు. ఎస్పీ వెంట మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, సీఐ రాజశేఖర్ రాజు, ఎస్సై కిరణ్‌కుమార్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు

సారంగాపూర్: సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్‌కు వ్యవసాయరంగంలో పురస్కారం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని, వ్యవసాయ ఆహార మండలి కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేయడంనూ జీర్ణించు కోలేకనే విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కొల్లూరి శారద, ముప్పాల రాంచందర్ రావు, సాగి సత్యంరావు, టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కోల శ్రీనివాస్, బైరి అంజయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు సన్మానం


సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రాయికల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి అందుకున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ పిట్టల శ్రీధర్‌ను రాయికల్ త్రికుటాలయంలో ఆలయ కమిటీ సభ్యులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ ఆడెపు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ బూర్గుల రాజేందర్, మాజీ ఎంపీటీసీ మహేందర్‌బాబు, కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మల సదాశివరెడ్డి, సభ్యులు గంగాధర్, శంకర్ ఆనందం అర్చకులు సతీష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన


నిరసన తెలుపుతున్న మహిళలు

జగిత్యాల రూరల్: సోమన్‌పల్లిలో ఇటీవల కురిసిన వర్షాలకు చాణవాడ రహదారి బురదమయమైంది. దీంతో సోమవారం కాలనీ మహిళలు రహదారిపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. వర్షాలు కురిస్తే రహదారి బురదమయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని, బురదమయం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గర్షకుర్తి భూమయ్య, లచ్చయ్య, అనీల్, శంకరయ్య, గోపాల్, గంగారెడ్డి, మల్లయ్య, రాజిరెడ్డి, లచ్చవ్వ, మమత, రాజేశ్వరి, రమ, మల్లవ్వ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం వైద్యుడి దీక్ష


దీక్ష చేస్తున్న డాక్టర్ రవి శంకర్

జగిత్యాల అర్బన్: జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రానికి చెందిన వైద్యుడు సిరికొండ రవిశంకర్ సోమవారం దీక్షకు దిగారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ థియేటర్ వద్ద ఆయన అస్పత్రి ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన జగిత్యాలలో మెడికల్ కళాశాలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు హామీ వచ్చే వరకు దీక్ష కొనసాగుతుందన్నారు. మొదటి రోజు దీక్షలో రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

గంభీర్‌పూర్ సబ్‌స్టేషన్‌కు మోక్షమెప్పుడో..?

- స్థలం కేటాయించినా ట్రాన్స్‌కో నిర్లక్ష్యం
- రైతుల ఎదురుచూపు

కథలాపూర్: సుమారు ఎనిమిదేళ్లుగా గంభీర్‌పూర్ గ్రామస్థులు తమకు విద్యుత్ సబ్‌స్టేషన్ కావాలనే పోరాటం ఎట్టకేలకు ఫలించినా టెండర్లలో విపరీత జాప్యం చోటుచేసుకుంటోంది. సర్కారు నిధులు మంజూరు చేసి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ టెండర్ల ప్రక్రియ ప్రారంభించడమే లేదు. గ్రామశివారులో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం ప్రభుత్వ భూమి ఎకరం కేటాయించారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి నివేదికలు ట్రాన్స్‌కో(ఆపరేషన్) అధికారులకు అందించారు. రూ. 1.27 కోట్లు ప్రభుత్వం ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి వెచ్చించింది. తమకు లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉందని సబ్‌స్టేషన్ ఏర్పాటు తప్పనిసరి అంటూ గ్రామస్థులు అనేక సార్లు రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. సబ్‌స్టేషన్ సాధించుకున్న సంతోషం ఉన్నప్పటికీ టెండర్ల విషయంలో అధికారులు అనుసరిస్తున్న వైఖరి పట్ల నిరసన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అంబారిపేట సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవుతున్నా తరచూ అంతరాయాలు రైతులను కలవరపరుస్తున్నాయి.


సబ్‌స్టేషన్ కోసం నిర్ణయించిన స్థలం

టెండర్లు వెంటనే నిర్వహించాలి...



ఎన్నో ఆందోళనల అనంతరం గంభీర్‌పూర్‌కు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైంది. లోవోల్టేజీ వల్ల ఎండాకాలంలో రైతులు, గృహ వినియోగదారులకు అవస్థలు ఎదురయ్యేవి. నిధులు కేటాయించినందు వల్ల టెండర్లు వెంటనే నిర్వహించడానికి విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలి.
- వన్నెల రాజాగౌడ్, గంభీర్‌పూర్

లోవోల్టేజీతో చాలా ఇబ్బందులు పడుతున్నం...



లోవోల్టేజీ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. సబ్‌స్టేషన్ మంజూరుతో శాశ్వత పరిష్కారం లభించడం హర్షణీయం. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సబ్‌స్టేషన్లకు ప్రాధాన్యమిస్తోంది. దీంతో రైతులకు ఎంతో మేలు జరగనుంది.
- దాసరి జలెందర్, స్థానికుడు

కొనసాగుతున్న పోస్టల్ సిబ్బంది నిరసన

కథలాపూర్: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ డాక్ సేవక్‌లు చేస్తున్న సమ్మె సోమవారంతో ఆరో రోజుకు చేరింది. మండలంలోని అంబారిపేట, భూషణరావుపేట, పెగ్గెర్ల, సిరికొండ, చింతకుంట, బొమ్మెన, పోతారం సిబ్బంది సమ్మెను కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ వంటివి అమలు చేయాలని కోరారు.

పలు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్

కథలాపూర్: తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు మండలంలోని పలు పాఠశాలల్లో పీహెచ్‌సీ వైద్యులు ఎంఆర్ వ్యాక్సినేషన్ చేశారు. గంభీర్‌పూర్, భూషణరావుపేట పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సరళ, మసూద్ అలీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పీఆర్‌టీయూఎస్ కార్యవర్గం ఎన్నిక

కోరుట్లరూరల్: కోరుట్ల మండల పీఆర్‌టీయూఎస్ కార్యవర్గం సోమవారం ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు తెలిపారు. కోరుట్ల మండల అధ్యక్షునిగా సర్తాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా సైఫోద్దిన్, మహిళా ఉపాధ్యక్షులుగా ఉమాదేవి, కార్యదర్శిగా జాన్ కాల్విన్, మహిళా కార్యదర్శిగా మంజుల, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ప్రవీణ్, వెంకటరమణ, అనిల్‌కుమార్, యూసుఫ్, ఆసిఫ్ ఖాన్, వెంకటరమణ, మండల ఆర్గనైజింగ్ సెక్రటరులుగా చిరంజీవి, గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వ భూములను పరిశీలన


భూములను పరిశీలిస్తున్న నాయకులు

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 476, 478లలో గల పలు ప్రభుత్వ భూములను సోమవారం కోరుట్ల ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఇటీవల సదరు భూములు అన్యాక్రాంతమవుతున్నట్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంబంధిత స్థలాలను నాయకులు పరిశీలించారు. సర్వేయర్లు మల్లేశం, రమేశ్, ధర్మేందర్, వీఆర్వో రవి తదితర రెవెన్యూ సిబ్బంది స్థలం వద్ద కొలతలు వేసి నివేదికలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ పేట భాస్కర్, కోకన్వీనర్ చెన్న విశ్వనాథం, సలహాదారు బట్టు సుదర్శన్, నాయకులు జాగర్ల హన్మయ్య, వినోద్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వైఎంఎస్ యూత్

కథలాపూర్: మండల కేంద్రంలోని గుంటిపెరుమాళ్ల సన్నిధిలో సోమవారం యంగ్‌మెన్‌సొసైటీ సభ్యులు మొక్కలు నాటారు. 50 కొబ్బరి మొక్కలు నాటి వాటికి ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. సుమారు రూ. 25 వేల వ్యయంతో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ అరిఫ్ అలీఖాన్ మాట్లాడుతూ యువజన సంఘాలు స్వచ్ఛంద కార్యక్రమాలను మరింత నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు చిట్యాల రాజేశ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెల్లపల్లి అంజయ్య, వైస్ ఛైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, నాయకులు వెంకటేశ్, శేఖర్, శంకర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుకు నోచుకోని ఐబీ రోడ్డు


ఐబీ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

కోరుట్ల: పట్టణంలోని ఐబీ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఐబీ గెస్ట్ హౌజ్ సమీపంలో గల రహదారిపై వర్షపు నీరు నిలిచి ఉండడం, గుంతలమయంగా రహదారి మారడంతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ రోడ్డు నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు విద్యార్థులకు వెళుతుంటారు. వ్యాపారులు సైతం నిత్యం ఈ రహదారిపై సంచరిస్తుంటారు. రహదారి సరిగా లేకపోవడంతో జనం ఇక్కట్ల పాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'డీ' నుంచి మార్చాలి..


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పండుగ బాలు

కోరుట్ల: ముదిరాజ్‌లను బీసీ డీ గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని ముదిరాజ్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పండుగ బాలు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘ నాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు గత 44 సంవత్సరాలుగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే ముది రాజ్‌కు సరైన న్యాయం కల్పించాలని కోరారు. కాగా జిల్లా అధ్యక్షుడు బాలు తదితరులను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్, బొల్ల వెంకటేశ్, గంగాదర్, నర్సయ్య, బాజన్న, గెల్లె శ్రీను, సాయిచందు, నర్సయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలి


వినతిపత్రం అందిస్తున్న కార్మికులు, నాయకులు

కోరుట్ల: కోరుట్ల మున్సిపల్‌లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ శీలం వేణుగోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ శీలం వేణుగోపాల్‌ను కలిసిపలు సమస్యలను విన్నవించారు. అనంతరం పలువురు కార్మికులు, కార్మిక సంఘ నాయకులు మాట్లాడారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు జీఓ నంబర్ 14 ప్రకారం వేతనాలు అన్ని మున్సిపాలిటీల్లో అందించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని, విద్యుత్ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసిన విధంగానే మున్సిపల్ కార్మికులను కూడా పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికి గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని, ప్రతీ నెల 5వ తేదీలోపు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుతారి రాములు, మార్గం రాజలింగంతో పాటు పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగాన్ని సవరించాలి

- ఎమ్మార్పీఎస్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్

కోరుట్ల: ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగాన్ని సవరించాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 23 యేళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగకపోవడంతో మాదిగ, ఉప కులాలకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు శనిగారపు వినోద్, పాలెపు శేఖర్, రాము, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మొక్కల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

- గంగుల సంతోష్‌కుమార్, ఎంపీడీవో, కోరుట్ల

ప్ర: హరితహారం మొక్కల పరిరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

జ: గ్రామాల్లో మూడో విడత హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల పరి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మొక్కలను పరిరక్షించాలని గ్రామాల్లోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నాం.

ప్ర: గ్రామాల్లో లక్ష్యం పూర్తి చేస్తున్నారా..?

జ: అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం మేరకు మొక్కలను నాటుతుండడం జరుగుతోంది. హరితహారంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలను నాటిస్తున్నాం. నాటిన మొక్కలను పరిరక్షించాలని ప్రతి ఒక్కరికి సూచిస్తున్నాం.

ప్ర: ఎండిపోతున్న మొక్కలను గుర్తిస్తున్నారా..?

జ: గ్రామాల్లో మొన్నటి వరకు కురవని వర్షాలతో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాం. ఎప్పటికప్పుడు సిబ్బందితో నీటిని పోయించి మొక్కలను సంరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

- కోరుట్లరూరల్

పొలస్తేశ్వర ఆలయంలో ఎస్పీ పూజలు

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస పొలస్తేశ్వర ఆలయంలో శ్రావణ సోమవారం, పొలాల అమావాస్య సందర్భంగా ఎస్పీ అనంతశర్మ ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం చేశారు. ఎస్పీకి ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాస చౌదరి, ఎస్సై కిరణ్ కుమార్, సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ భారతీ, ఆలయ చైర్మన్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ రవి, పూజారులు గోపాలశర్మ, గోవర్ధన శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలకు ఆహ్వానం

జగిత్యాల అర్బన్: ఈ నెల 26, 27 తేదీల్లో పెద్దపల్లిలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలకు పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటల్లోపు పెద్దపల్లిలో అమర్ చంద్ కల్యాణ మండపంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని చదరంగ సమాఖ్య కార్యదర్శి ఆర్.రాంప్రసాద్ తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి చదరంగ సమాఖ్యలు, పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలను స్థానిక అమర్‌చంద్ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు వివరించారు. వివరాలకు గడ్డాల శ్రీనివాస్ సెల్ నంబరు 89198 41557, 9515342207లో సంప్రదించాలని సూచించారు.

చేపల పంపిణీపై అవగాహన సదస్సు

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు చేపల పంపిణీపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్.రాణాప్రతాప్‌ప్రకటనలో తెలిపారు. ధరూర్ గ్రామ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 గంటలకు గ్రామ పంచాయతీ చెరువుల్లో వంద శాతం రాయితీపై చేప పిల్లల విడుదల చేసే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దు ఉద్యమానికి మద్దతు

జగిత్యాల అర్బన్: సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు ఒకటో తేదీన చేపట్టే సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియన్ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ టీచర్లకు వెంటనే ప్రాన్‌నెంబర్‌లను కేటాయించాలని, హెల్త్‌కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంతం నగేష్, జిల్లా అధ్యక్షులు వై.మహేష్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయులు ఇర్షాద్ అలీ, ఆసిఫ్, రవీందర్, అశోక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



జగిత్యాల

బాలాజీ - ఫిదా
దుర్గరాజ కళా మందిర్ - దండుపాళ్యం-2
నటరాజ్ - జన జానకి నాయక
శ్రీ శ్రీనివాస - లై
శ్రీరామ- నేనే రాజు..నేనే మంత్రి

రాయికల్

రాజశ్రీ - పటేల్ సర్..
మహేశ్వరి - శమంతకమణి

ప్రజలను భాగస్వాములను చేయాలి



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే



ట్రీ గార్డు ఏర్పాటు చేస్తున్న చైర్ పర్సన్



భక్తులకు మొక్క పంపిణీ చేస్తున్న డీటీ శశిధర్

రాయికల్: హరితహారంలో ప్రజలను భాగస్వాములను చేయాలని, అప్పుడే విజయవంతం అవుతుందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇటిక్యాల శివారులో ధర్మపురి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఈతమొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం పకడ్బందీగా అమలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయన్నారు. హరితహారాన్ని మొక్కుబడిగా నిర్వహించవద్దని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించినప్పుడే ఫలితం ఉంటుందని అన్నారు. ఈత వనాలను పెంచడం ద్వారా రానున్న రోజుల్లో గీతా కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈత వనాల పెంపునకు డ్రిప్‌తో పాటు బోరు, మోటారు అందిస్తానని హామీ ఇచ్చారు. జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్, ఎంపీపీ పడాలపూర్ణిమ తిరుపతి, జడ్పీటీసీ గోపిమాధవి రాజరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ లింగంగౌడ్, తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీ, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఎంపీటీసీ సింధూజ, గౌడ సంఘం నాయకులు ఉత్కం సాయగౌడ్, రాజేంధర్ గౌడ్, లింబాద్రి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

● **శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి**

రాయికల్ మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ స్మశాన వాటికలో స్నానాల గదులు, మోటారు, ప్రహరీ నిర్మాణ పనులకు నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మ్యాకల కాంతారావు, నాయకులు బోగ రాజేశం, గాజెంగి అశోక్, మ్యాకల రమేష్, కట్కంరవి, సామల్లగోపాల్, మనోహర్‌పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: హరితహారం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో హరితహారం కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ కోర్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కోర్టు శ్రీనివాస్, గుగ్గిళ్ల హరీష్, మంద మల్లేశం, పులి రాము, శ్రీరాముల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిట్యాల గంగారాం ఆధ్వర్యంలో ఖిలాగడ్డలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. సంఘ భవనం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దుమాల రాజయ్య, గంగాధర్, మోహన్, బాలె శంకర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: పొలాస పొలస్తేశ్వర ఆలయంలో సోమవారం జగిత్యాల రూరల్ డీటీ శశిధర్ భక్తులకు మొక్కలను అందజేశారు. సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ గాజంగి భారతినందయ్య, ఆలయ చైర్మన్ వీర్ల శంకర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని నాగునూర్‌లో సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా 150 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీసీవోఎస్ రామానుజాచార్య, నరేంద్ర, చైర్మన్ సాగి సత్యంరావు, ముప్పాల రాంచందర్ రావు, వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి, గుర్రాల రాజేందర్ రెడ్డి, రవికుమార్, మల్లేశం, సీఈవో ఇస్మాయిల్, జగన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ శ్యాంప్రకాశ్ సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 149మంది దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తుదారుడితో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఆర్‌డీవో పీడీ అరుణశ్రీ పాల్గొన్నారు.

సారంగాపూర్: ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వసంత పేర్కొన్నారు. మూడు దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఎంఈవో కాంతయ్య, ఏపీఎం గంగాధర్, ఆర్ఐ వంశీకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, ఏవో తిరుపతి నాయక్, డీటీ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మధుసుదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా సంజీవాచారి

రాయికల్: రాయికల్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా మూగల సంజీవాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తొగిటి రాజేశం, వట్టిమల్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా తొగిటి గోపి, కోశాధికారిగా పొలాస సింహాచారి, సంయుక్త కార్యదర్శులుగా ఉప్పుల బ్రహ్మాచారి, కడార్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. స్వర్ణకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూగల మారుతి, ఉపాధ్యక్షులు తొగిటి లక్ష్మినారాయణ, సహాయ కార్యదర్శి ప్రసాద్, రాజేందర్ పాల్గొన్నారు.

బీర్‌పూర్ అధికారులు

హన్మంతరెడ్డి,తహసీల్దార్	7995084625
పుల్లయ్య, ఎంపీడీవో	7995084640
పృథ్వీదర్‌గౌడ్,ఎస్సై	9963088634
అశోక్,ఎంఈవో	7013513618
అనూష,ఏవో	8331838645
రమ్య,పశువైద్యాధికారి	8886502048
ఇస్తాక్,ఆర్‌డబ్ల్యూఏఈ	9866004129
శ్రీనివాస్,ట్రాన్స్‌కో ఏఈ	9440811470
ప్రభాకర్, పీఆర్‌ఏఈ	9966210757
మమత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్	9440839961
శ్రీనివాస్, ఉపాధిహామీ ఏపీవో	7095516275
గంగాధర్, ఐకేపీ,ఏపీఎం	9849643368
పర్వీనా, వైద్యాధికారి	9676380978
గంగాధర్, సాక్షర భారత్ కోఆర్డినేటర్	7382328165
మార్టిన్,ఫారెస్ట్‌సెక్షన్‌ఆఫీసర్ తుంగూర్	8978381302
రాజయ్య,ఫారెస్ట్‌సెక్షన్‌ఆఫీసర్ మంగేళ	8978381305

అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన చిరువ్యాపారులు



చిరువ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో అక్రమ నిర్మాణాలను బల్దియా టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చి వేత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన కట్టడాలను సోమవారం బల్దియా సిబ్బంది తొలగించారు. దీంతో చిరువ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న వ్యాపారాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని కూల్చివేతతో కుటుంబాలు గడవడం కష్టంగా మారుతుందని టౌన్‌ప్లానింగ్ అధికారులను వేడుకున్నారు. నిబంధనల ప్రకారమే అక్రమ కట్టడాలను తొలగిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. దీంతో చిరువ్యాపారులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సమస్యను వివరించారు. వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ కట్టడాల కూల్చివేతను పరిశీలించారు. టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం నిర్మాణం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. చిరువ్యాపారులకు ఇబ్బందులు కలుగకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి మరికొంత గడువు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు శ్రీధర్, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు

● లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాల్ పీడీఎస్ బియ్యం సీజ్

● పెద్దపల్లి జిల్లాలో 900 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం పట్టివేత

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడులు నిర్వహించి అక్రమదందాలపై కొరడి గులిపించింది. సోమవారం కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడిలో విజయవాడ నుంచి కరీంనగర్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇంజన్ అయిల్, గ్రీజ్ పట్టుబడింది. అనంతరం పట్టుబడిన ఇంజన్ ఆయిల్, గ్రీజ్‌లను వాణిజ్యపన్నులశాఖ అధికారులకు అప్పగించగా అనుమతులు లేకుండా, బిల్లులు లేకుండా తరలిస్తున్నందుకు యజమానులకు 1,22,400 జరిమాన విధించారు. కరీంనగర్ నివాసి అయిన పెద్ది రమేశ్, బావుపేట గ్రామంలో శ్రీసాయి ట్రేడర్స్ పేరుతో ఆటో మొబైల్‌కు చెందిన స్పేర్ పార్ట్స్, ఇంజన్ ఆయిల్, గ్రీజ్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కొన్నేళ్లుగా విజయవాడ నుంచి అక్రమంగా ఆయిల్, గ్రీజ్, స్పేర్ పార్ట్స్ కరీంనగర్‌కు తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నాడు. విజయవాడ నుంచి పెద్ది రమేష్ దుకాణానికి ఆయిల్, గ్రీజ్ తెస్తున్నాడన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేయగా షాపులో 28 డ్రమ్ములలో దాదాపు 5,600 లీటర్ల ఇంజన్ ఆయిల్ పట్టుబడింది. అనంతరం గోదాములో తనిఖీ చేయగా 6 డ్రమ్ములలో 1,080 కిలోల గ్రీజ్ కూడా పట్టుబడింది. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, అసిస్టెంట్ కమర్షియల్స్ టాక్స్ అధికారి గుంటి బిక్షపతి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇంజన్ ఆయిల్‌ను పట్టుకున్న అధికారులు

● గుట్కా, 6 క్వింటాల్ పీడీస్ బియ్యం పట్టివేత

కరీంనగర్ దుర్గమ్మ గడ్డలోని గౌరిశెట్టి రమేశ్ ఇంటిపై టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు దాడులు నిర్వహించి లక్ష రూపాయల విలువ కలిగిన గుట్కా, పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. సిబ్బందితో దాడి చేయగా దాదాపుగా లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. వ్యాపారి గౌరిశెట్టి రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు తఫజుల్ హుస్సేన్, అజ్మత్ నవాజ్, అన్వరుల్లాఖాన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ రకాలుగా అక్రమాలు జరుగుతున్నాయనే విషయం తమ దృష్టికి వచ్చిందని, దీని దృష్ట్యా వాటిని నిర్వహిస్తున్న అక్రమార్కులపై టాస్క్‌ఫోర్స్ నిఘా ఉందని కరీంనగర్ పోలీసు కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు.

900ల క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం పట్టివేత

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో సోమవారం జిల్లా టాస్క్‌పోర్సు బృందం దాడులు నిర్వహించి పుల్లూరి భాస్కర్, ఇరుకుల్ల శ్రీనివాస్ అనే వ్యాపారుల గోడౌన్‌లో నిల్వ చేసిన 900 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యాన్ని పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ సంజీవ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పొత్కపల్లిలో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వ అనుమతి లేకుండా గోడౌన్‌లో నిల్వ చేసిన మొక్కజొన్న ధాన్యం బస్తాలు లభ్యమైయ్యాయని తెలిపారు. గోడౌడ్‌ను సీజ్ చేశారు. దాడిలో కానిస్టేబుల్ రవికుమార్‌తోపాటు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కోల్‌సిటీ: గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన కళ్యాణం లిఖిత్(16) అనే ఇంటర్ విద్యార్థి సోమవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక త్రిడితో ఈ ఘటనకు పాల్పడినట్టు పోలీసులు పేర్కొంటున్నారు. 10వ తరగతి పూర్తయిన లిఖిత్‌ను కరీంనగర్‌లోని ఒక డిఫెన్స్ కోచింగ్ సెంటర్‌లో చేర్పించగా ఆసక్తి లేక పోవడంతో ఇంటికి వచ్చాడు. రెండు రోజుల క్రితం ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అతన్ని చేర్పించారు. సోమవారం కళాశాలకు వెళ్లాల్సి ఉంది. అతని తండ్రి గణపతి బీ ఫార్మసీ చదువుతున్న కూతురును దిగబెట్టేందుకు వరంగల్‌కు వెళ్లాడు. తల్లి శ్రీలత మల్యాలపల్లి జెడ్‌పీ పాఠశాలలో విద్యావలంటీర్‌గా పని చేస్తున్నది. తాను కళాశాలకు వెళ్లనని, మరుసటి రోజు వెళతానని చెప్పడంతో తల్లి విధుల్లోకి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక ఒత్తిడితోనే ఈ ఘటనకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ మహేందర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. లిఖిత్ తల్లి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో లాల్‌బీ (80) అనే వృద్ధురాలు ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వృద్ధురాలు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. అది తట్టుకోలేకే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ శ్రీను తెలిపారు.

లడఖ్ పోలీస్ సంస్మరణ వారోత్సవాలకు...

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఎంపిక

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున లడఖ్‌లో నిర్వహించే పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో పాల్గొనే అరుదైన అవకాశం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి దక్కింది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విశ్వజిత్‌ను ఎంపిక చేస్తూ ప్రకటించడం ఒకవైపు చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో నేరేళ్ల ఘటనలో ఎస్పీని సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆందోళనలు, హైకోర్టులో విచారణ మానవ హక్కుల కమీషన్, జాతీయ కమిషన్ విచారణలు కొనసాగాయి. ఎస్‌ఐని కూడా సస్పెండ్ చేశారు. ఎస్పీపై చర్యలు తప్పవని భావిస్తున్నక్రమంలో చండీఘడ్‌లోని లడఖ్ ప్రాంతంలో ప్రతి సంవత్సరం అమరవీరులకు నివాళులు ఆర్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక పోలీస్ అధికారిని పంపించే అనవాయితీ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి ఎంపికయ్యారు. ఐదేళ్ల క్రితం 2012లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో ఇదే గౌరవం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి జగిత్యాల ఏఎస్పీరమారాజేశ్వరికి దక్కింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న లడఖ్‌లో జరిగే అమరుల నివాళికి దేశంలోని అన్ని రాష్ట్రాలు పోలీస్ బలగాలు ఒక ప్రతినిధిని పంపుతుంది. 1961 నుంచి జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎస్పీ విశ్వజిత్ వెళ్లనున్నారు.



ఎస్పీ విశ్వజిత్ కంపాటి

కరీంనగర్‌లో చోరీ : బంగారు, వెండి ఆభరణాల అపహరణ

కరీంనగర్ క్రైం : కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లి గ్రామ పరిధిలోని విద్యారణ్యపురి కాలనీలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ఒక ఇంటిలో చొరబడి భారీగా బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకుపోయారు. కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... తీగలగుట్టపల్లి పరిధిలోని విద్యారణ్యపురి కాలనీలో నివాసం ఉంటున్న గంట అశోక్ సత్యనారాయణ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని తన కొడకు వద్దకు వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటి పని మనిషి చూసే సరికి తాళం పగుల గొట్టి ఉన్నది. ఈ విషయాన్ని అశోక్ సత్యనారాయణకు తెలిపారు. వెంటనే హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు చేరుకున్న అశోక్ సత్యనారాయణ ఇంటిలోపల బీరువాలో చూడగా బంగారు, వెండి ఆభరణాలు కనిపించలేదు.

గుర్తుతెలియని దొంగలు ఆదివారం అర్ధరాత్రి అశోక్ సత్యనారాయణ ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి బీరువాలో భద్రపరిచిన ముప్పది రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, 180 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకు పోయారని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

బంగారం మెరుగుపెడతామంటూ మోసం..

నిందితుడి అరెస్టు



నిందితున్ని అరెస్టు చూపుతున్న ఎస్‌ఐ

వీర్నపల్లి : బంగారానికి మెరుగులు పెడతాం అంటూ ఊర్లోకి వచ్చిన ఓ దొంగ ఏకంగా గ్రామ మహిళా సర్పంచ్‌కే టోకరా వేసి 8 గ్రాముల బంగారంతో ఉడాయించాడు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకొని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 16న బీహార్ రాష్ట్రానికి చెందిన బబ్లూ అనే దొంగ మండలంలోని గర్జనపల్లి సర్పంచ్ గొల్లపల్లి లక్ష్మి ఇంటికి బంగారాన్ని మెరుగుపెడతాం అంటూ వెళ్లాడు. అపరిచితుని మాయమాటలు నమ్మిన సర్పంచ్ తన మెడలోని గొలుసును అతడికి ఇచ్చింది. కాసేపు ఓ రాగిచంబులో యాసిడ్‌తో కడిగినట్లు చేసిన దొంగ అందులోని 8 గ్రాముల బంగారం మాయం చేశాడు. ఆ రాగి పాత్రను మహిళకు ఇచ్చి కాసేపయ్యాక అందులో ఉన్న బంగారం తీసుకోవాలని, వెంటనే తీస్తే చేతులకు పొక్కులు వస్తాయని చెప్పి నిందితుడు అక్కడి నుంచి ఉడాయించాడు. కొంతసేపటికి తేరుకున్న సర్పంచ్ తన బంగారం మాయమయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండగా తన సిబ్బందికి చిక్కడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

మల్యాల : మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని రాంపూర్‌కు చెందిన పోగుల రాజగంగు(45) అనే మహిళకు కొన్ని రోజులుగా మతిస్థిమితం లేదు. ఆదివారం ఇంటి నుంచి వెళ్లిన రాజగంగు రామన్నపేట, రాంపూర్ రహదారి మధ్యలోని ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకుంది. ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలించగా, సోమవారం ఆమె మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నీలం రవి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో మూడు రోజులు జైలు శిక్ష

జగిత్యాల టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు జడ్జి కాసారపు మల్లేశం సోమవారం తీర్పునిచ్చారు. సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కడమంచి గంగారాజం ఆదివారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద మద్యం తాగి వాహనం నడుతుండగా ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. ట్రాఫిక్ ఎస్సై లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

కానిస్టేబుల్ పై దాడిచేసిన ఇద్దరి అరెస్ట్

రాయికల్ : రాయికల్ మండలం రామోజీపేట శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ అనిల్‌పై దాడి చేసిన మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యజమాని పిన్నబోయిన గోపాల్‌తో పాటు డ్రైవర్ ఎస్.కే. దస్తగిరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు. సోమవారం రాయికల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఇద్దరు నిందితుల అరెస్ట్‌ను విలేకరుల ఎదుట చూపించారు. ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా తరలించటమే కాకుండా అడ్డుకోబోయిన కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరు నిందితులపై పోలీసు విధులకు ఆటంకం కల్గించటం, హత్యాయత్నం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నాడు.



నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎస్సై శివకృష్ణ

220 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న అధికారులు




నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

పెద్దపల్లిటౌన్: మండలంలోని అప్పన్నపేట శివపార్వతి నగర్‌లోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 110 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాకకు చెందిన వనరాసి తిరుపతి, వనరాసి వీరస్వామి, వనరాసి నంబయ్య శివపార్వతి నగర్‌లో బండారి యాదగిరి మద్యవర్తిత్వంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడి నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే దందా నడిపిస్తున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, బసంత్‌నగర్, ధర్మారం తదితర ప్రాంతాల్లో బియ్యాన్ని సేకరించి ఇక్కడ ఈ ముఠాకు విక్రయిస్తున్నారు. కేజీకి 9 నుంచి పది రుపాయలు చెల్లిస్తున్నారు. ఇక్కడ పెద్ద మొత్తంలో నిల్వ జమ అవ గానే లారీలు, రైలు మార్గం ద్వారా మహరాష్ట్రకు తరలిస్తున్నారు. మహారాష్ట్ర వీ రూర్‌లో 15 నుంచి 20 రుపాయల వరకు అమ్ముతున్నారు. కొంత కాలంగా ఇదే అడ్డా నుంచి పెద్ద మొత్తంలో బియ్యాన్ని తరలించినట్లు అధికారుల తనిఖీల్లో తెలిసింది. ఇంటెలీజెన్స్ సమాచారంతో ఆదివారం రాత్రి ఏసిఎస్‌వో కిష్టయ్య, డిటీ వినయ్‌కుమార్, సీఎస్‌డీటీ సతీష్‌రావు, మల్లికార్జున్, డీఎస్‌డీవో హబీబ్‌హుర్ రహమాన్ బియ్యం నిల్వ చేసిన ఇంటిని గుర్తించారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో సోమవారం తెల్లవారు జామున ఇంటిని ఎవరు అద్దెకు తీసుకున్నారన్న సమాచారం సేకరించి అక్రమ దందా చేస్తున్న ఆ ముగ్గురు వ్యక్తులను తీసుకువచ్చారు. ఇంటి తాళం తెరిపించి చూసేసరికి ఇంటి నిండా ఖాళీలేకుండా మొత్తం బియ్యం సంచులతో నింపి వేసి ఉంది. అధికారులు బియ్యం సంచులను పరిశీలించారు. సంచుల్లో సగానికిపైగా రేషన్ దుకాణం నుంచి నేరుగా ఇక్కడికి తరలించినట్లు అధికారులు గుర్తించారు. పట్టుకున్న బియ్యాన్ని డిసిఎమ్మెస్ గో దాంకు తరలిస్తామని డివ్ ఎడివో హబీబ్‌హుర్ రహమాన్ తెలిపారు. రామగుండంలో 1400 లీటర్ల కిరోసిన్, కొత్తపల్లి రైల్వేస్టేషన్లో 30 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు వివరించారు. ఐపాస్ విధానం త్వరలో వస్తుందని ఈ అక్రమ దందాలకు తెరపడుతుందన్నారు.

జనపదమే జానపదం

సందర్భం...

● నేడు అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం



హుజూరాబాద్ టౌన్: జానపదం అంటే జనం నుంచి వచ్చిన మాట, పాట. మనిషి పని చేసేటప్పుడు ఆలసిపోకుండా పాడుకునే పాట. మనిషి సుఖ, దుఖాలలో పాడుకునేది పాట. గ్రామ నాగరికత సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు, అలవాట్లకు, ధాన్యం, సేద్యం, పంటలు, ఆధునికీకరణ వస్తు వినియోగం, జీవన విధానానికి నిలయం. గ్రామీణ ప్రాంతాల ప్రజల చెమట చుక్కల నుంచి పుట్టిందే జానపదం, జనపదం. పండుగలు, పనులు, కులవృత్తులు, వ్యవసాయం, గ్రామ దేవతల మొక్కులు, పెళ్లిళ్లు వంటి వాటి నుంచి జన పదాలు పుట్టుకొచ్చాయి. మనిషి పని చేసేటప్పుడు అలసిపోకుండా పాడుకునే పాటలు జానపదాలయ్యాయి. ఇందులో భక్తి రసం, హాస్య రసం, దుఃఖ రసం ఇలా అనేక రకాల పాటలు జనాల నుంచి వారి వ్యథల నుంచి పుట్టిందే పాట. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎందరో ప్రఖ్యాతి చెందిన కళాకారులు, గాయకులున్నారు. వారు జానపద కళా రూపాలను సమాజంలో చైతన్యం కోసం, సాంప్రదాయ విలువలను కాపాడటం కోసం, కళలను భావితరాలకు అందించడం కోసం కృషి చేస్తున్నారు.

సంప్రదాయాన్ని కాపాడుకుంటున్న బీరన్నలు



సైదాపూర్: కురుమ కులస్తుల ఆరాధ్య, కుల దైవమైన బీరన్న దేవుని పండుగ (పెద్దపండు)ను బీరన్న(బీరయ్య) పూజారులు నిర్వహిస్తుంటారు. ఆ పండుగలో వీరు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి. కరీంనగర్ సైదాపూర్ మం డలంలో బూడిదపల్లె, కురుమపల్లె, సోమారం, గెర్రెపల్లె, లసుమన్నపల్లె, గుజ్జులపల్లె, వెన్కేపల్లి, జాగీర్‌పల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో దాదాపు 200 మంది బీర్ల పూజారులు ఉంటారు. వీరు కురుమ కులానికి చెందిన వారైనప్పటికీ ప్రత్యేకంగా బీరన్న పూజారులుగా వ్యవహరిస్తారు. వేసవి కాలంలో వీరు బీరన్న పండుగలు చేయడానికి వెళ్తారు. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారం నుంచి మే నెల ఆఖరి వారం వరకు నాలుగు నెలలు వీరు బీరన్న పండుగలు చేసేందుకు వెళ్తుంటారు. మిగతా రోజులు కొందరు కథలు చెప్పడానికి వెళ్తుంటారు.

మహిళలకు ప్రత్యేకం కోలాటం



జమ్మికుంట: పురాతన సంప్రదాయాలపై మహిళలకు రోజురోజుకు ఆసక్తి పెరుగుతోంది. దశాబ్దాల కాలం క్రితం పురుషులు మాత్రమే కొన్ని సందర్భాల్లో కోలాటాల ప్రదర్శన ఇచ్చేవారు. కోలాటాలను నేర్చుకున్న కొంత మంది కళాకారులు బృందాలుగా ఏర్పడి దసరా, వినాయకచవితి, హోలీ ఉత్సవాల్లో ప్రదర్శించేవారు. రెండేళ్లగా మహిళలు కోలాటంపై మక్కువ చూపిస్తున్నారు. జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నృత్య కళాకారుడు మహ్మద్ ఇస్మాయిల్ గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తి కలిగిన మహిళలకు కోలాటం నేర్పిస్తున్నారు. పూర్తిగా కోలాటాల విద్య నేర్చుకున్న మహిళలను బృందాలుగా ఏర్పాటు చేస్తున్నారు. వీరు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో కోలాటాల ప్రదర్శనలు ఇస్తుంటారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో ఇప్పటికే రెండు వేల మంది మహిళలు కోలాటం నేర్చుకొని ప్రదర్శనలు ఇస్తున్నారు.

నాన్న కీర్తి అజరామరంగా నిలిచిపోవాలి...

● ఒగ్గుకథకులకు ప్రభుత్వమే మిద్దె రాములు పేరిట అవార్డు ఇవ్వాలి ● మా రెండో అబ్బాయి కళారంగం వైపు వెళుతున్నాడు..

● దివంగత ఒగ్గు కథకుడు మిద్దె రాములు కుమారుడు మిద్దె పర్శరాములు





వేములవాడ : మిద్దె రాములు ఒగ్గు కథకు పర్యాయపదం.. ఆయన వేదిక ఎక్కాడంటే తననుతాను మరిచిపోయేవారు.. కొమురెల్లి మల్లన్నగా, బీరప్పగా, నల్లపోచమ్మగా, ఎల్లమ్మగా.. ఇలా రకరకాల పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసేవారు. డోలు మోత.. దానికి అనుగుణంగా కాళ్లు, చేతులు కదిలిస్తూ.. ఆయన చెప్పే కథలు తెలంగాణ ప్రజానీకాన్ని మైమరిపించేవి.. అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం సందర్భంగా మిద్దె రాములు గురించి ఆయన కూమారుడు పర్శరాములు మాటలు మీకోసం...

మిద్దె రాములు కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం. నాన్న మల్లన్న పట్నాల వద్ద విన్న కథను ఎంతో ఆసక్తితో, పట్టుదలతో నేర్చుకుని, దానిని వృత్తిగా మార్చుకున్నారు... చదువుపై పట్టు లేకున్నా వందల కొద్దీ కథలు ఏకధాటిగా, అక్షరం పొల్లుపోకుండా చెప్పడం ఆయన ప్రత్యేకత. ఒగ్గు కథ అంటే మిద్దె రాములు మాత్రమే అని ప్రజలందరూ అనుకునే స్థాయికి ఆయన చేరుకున్నారు.. వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామంలో గీత కార్మిక కుటుంబంలో పుట్టారు. ఊళ్లో చెప్పే కథలను వింటూ ఒగ్గు కథకుడిగా మారారు. కథలు చెబుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

ఇదే సమయంలో తిప్పాపూర్‌కు వచ్చాం.. అప్పుడు నేను సంవత్సరం బాబును. ఆ సమయంలో కుటుంబ పోషణ కోసం నాన్న వేములవాడ ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు అమ్మేవారు.. ఈ వ్యాపారంలో ఉంటూ ఒగ్గు కథలు చెప్పేవారు.. కాలక్రమంలో ఆయన చెప్పే కథలకు డిమాండ్ పెరగడంతో ఒగ్గుకథను పూర్తి స్థాయి వృత్తిగా మార్చుకున్నారు. అంచెలంచెలుగా ఎదిగారు. తన ప్రతిభతో ఒగ్గు కథకు మారుపేరుగా నిలిచారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లో కళాకారుడిగా కొనసాగారు. మారిషస్, సింగపూర్, మలేషియా తదితర దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. నాటి రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు, సినారె వంటి ప్రముఖులు ఆయనను మెచ్చుకున్నారు. ఎన్నెన్నో కళా పురస్కారాలు, అవార్డులను ఆయన అందుకున్నారు. సాంస్కృతిక మండలి సభ్యుడిగా పనిచేశారు.

● ఆయన మాటతోనే నాకు ఉద్యోగం

1980లో కరీంనగర్ ఎమ్మెల్యే స్థానం కోసం జగపతిరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. ఆ సమయంలో నాన్న ఆయన తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని కథలు చెప్పి జనాలను ఆకట్టుకున్నారు. ఎన్నికల్లో గెలిచిన జగపతిరావు నాన్నగారికి ఏం కావాలో కోరుకొమ్మంటే.. నా కొడుకుకు ఏదైనా ఉద్యోగం ఇప్పించండి అని అడిగారంట. కొద్ది రోజులకు జగపతిరావు జోక్యంతో నాకు ఆర్టీసీలో రికార్డు ట్రేసర్‌గా ఉద్యోగం లభించింది. ఇప్పుడు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను.

● తాత బాటలో మనవడు..

నా చిన్నకుమారుడు వినీత్‌కు తాత లక్షణాలు వచ్చాయి. వినీత్ మా నాన్న వెంట ప్రదర్శనలకు వెళ్లేవాడు. కంజెర, డప్పు వాయిస్తాడు. జానపద పాటలు పాడుతాడు. పెద్దబ్బాయి శరత్ సీఏ చదువుతున్నాడు. నేను గతంలో ఒగ్గుకథ నేర్చుకున్నా. ఒకసారి ప్రదర్శన కూడా ఇచ్చా. నాన్నగారే వద్దన్నారు. ఈ కథలు, కళలు తిండిపెట్టవని, బాగా చదువుకుని ఏదైనా ఉద్యోగం చేయమని చెప్పేవారు.

● 2010లో మరణం..


తాను ఎంతో ప్రేమించే ఒగ్గుకథ స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించిన 2010లో 70 సంవత్సరాల వయసులో నాన్న మృతి చెందారు. ఆయన మరణం మా కుటుంబానికి, ఒగ్గుకథకు తీరని లోటు. ఇప్పుడు మా కుటుంబలో తల్లి దేవమ్మ, నేను, నా భార్య రేణుక, కుమారులు శరత్‌కుమార్, వినీత్‌కుమార్, కుమార్తె సౌజన్య ఉన్నాం. దేవుడి దయ, నాన్న ఆశీస్సులతో ఆనందంగా జీవిస్తున్నాం.

● 2012లో మిద్దె రాములు కళాపీఠం ఏర్పాటు

మేము కళాకారులుగా రాణించకున్నా కళాకారులను ప్రోత్సహించడంలో ముందుండడానికి ప్రయత్నిస్తున్నాం. నాన్నగారి పేరిట 2012లో మిద్దె రాములు కళాపీఠం స్థాపించి ప్రతి సంవత్సరం ఒక ప్రముఖ కళాకారుడికి ఆయన పేరిట అవార్డు అందజేసి సత్కరిస్తున్నాం. ఇప్పటివరకు విమలక్క, గద్దర్, చుక్కా సత్తయ్య, ఎస్.ప్రభాకర్, రసమయి బాలకిషన్‌లకు మిద్దె రాములు స్మారక పురస్కారాన్ని అందజేశాం.

● నాన్న ప్రతిభను గుర్తించాలి..

నాన్న చనిపోయిన నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. 2010 నవంబరులో ఆయన చనిపోయినపుడు పలువురు ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. ఆ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ నాన్నకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడప్పుడూ ఆ డిమాండ్ గుర్తుకు వస్తుంది. ఎప్పటికైనా అవార్డుకు నాన్నగారిని ఎంపిక చేస్తారని ఆశ, నమ్మకం ఉన్నాయి. నాన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదే రోజున నాన్నగారి పేరిట ఒగ్గు కథ కళాకారులకు మిద్దె రాములు స్మారక అవార్డు అందజేసి ప్రోత్సహించాలని కోరుకుంటున్నా. ఆ విధంగా నాన్నగారి పేరు శాశ్వతం గా మిగిలిపోతుంది.



అంతరిస్తున్న అరుదైన కళ..కడ్డీ తంత్రి వాయిద్యం...



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : కడ్డీతంత్రి.. ఇదొక అరుదైన వాయిద్యం.. మిత్తుల అయ్యవార్లు ఈ వాయిద్యాన్ని వాయిస్తూ ధర్మపురి శేషయ్యగారి రామాయణాన్ని ఆలపిస్తుంటే గ్రామీణ ప్రజలు మైమరచిపోయేవారు.. ఈ వాయిద్యంపై నాలుగు తంత్రులు ఉంటాయి. మొదటి తంతి కొంచెం లావుగా, మరో మూడు సన్నవిగా ఉంటాయి. దీనిని నేలపై అడ్డంగా ఉంచి చివరకు గజ్జెలు ఉండే రెండు వెదురు పుల్లలతో వాయిస్తారు. ఈ వాయిద్యంపై రుద్రవీణ, సితార, సరోజ్, వాయిలెన్, తబలా, మృదంగం డప్పు లాంటి పదహారు ధ్వనులు వినిపిస్తాయి. ప్రస్తుతం ఈ వాయిద్యాన్ని వాయించేవారు ఉమ్మడి జిల్లా పరిధిలో ఒక్కరే ఉన్నారు.. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన 85 ఏళ్ల మంగళగిరి నర్సయ్య కడ్డీ తంత్రి కళను బతికించుకునేందకు తాపత్రయ పడుతున్నారు..

ఊరంతా డప్పు కళాకారులే...



జగిత్యాల టౌన్: జగిత్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామం డప్పు కళాకారులకు నిలయం ఈ గ్రామంలోని ప్రతి వ్యక్తి డప్పు కళాకారుడే కావడంతో గ్రామానికి ప్రత్యేక పేరు తెచ్చిపెట్టింది. పెళ్లిల్లు, పేరెంటాలు, సభలు, సమావేశాలు ఏవైనా సరే తిమ్మాపూర్ గ్రామ కళాకారులు హాజరై డప్పు కొడుతూ రాణిస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా డప్పుకొట్టడం వృత్తిగా భావించి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు.

పులివేషాలకు పుట్టినిల్లు భీమారం...



మేడిపల్లి మండలంలోని భీమారం గ్రామం పులివేషాలకు పుట్టినిల్లుగా మారింది. ఈ గ్రామంలో ప్రతి యేటా మొహర్రం వేడుకలను కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ఒక వ్యక్తి పులివేషాధారణ వేసి వారం రోజుల పాటు వారంలో సందడి చేస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. అనాధిగా వస్తున్న ఈ ఆచారాన్ని నేటికి పాటిస్తున్నారు.

అబ్బుర పరిచే సాధనాశూరులు...

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అందరు చూస్తుండగానే అబ్బుర పరిచే మాయలు చేస్తారు. జల స్థంభన, అగ్ని స్థంభన, అదృశ్య స్థంభన, బెండ్ల పల్లకి, నీటిలో రంగులు తీయడం, బండలు పగుల గొట్టుకోవడం విన్యాసాలు ప్రదర్శిస్తారు.. గ్రామ కూడళ్లలో ప్రదర్శనిలిస్తూ పద్మశాలీల నుంచి సంభావన స్వీకరించి పొట్టపోసుకుంటారు సాధనాశూరులు.. ఇలా కళ్ల ఎదుటే మాయలు చేసే సాధనాశూరులు ఆదరించే వారు లేక తమ వృత్తిని వదిలి కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు.



మారిన బతుకు చిత్రం

● ఎస్సారెస్పీ కాలువల నిర్మాణంతో ప్రతి ఇంటా ధాన్యరాశులు

● మారిన జీవన ప్రమాణాలు ● మెరుగుపడిన విద్య, వైద్యం

● సాగు, తాగునీటికి తీరిన కొరత





ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయి. కాలువల్లో నీరు రావడంతో బీడు భూములన్నీ పచ్చని పంటపొలాలుగా మారాయి. 1970లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందింది. సాగునీరు సమృద్ధిగా అందుతుండటంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఏర్పడింది. రైతులు ఆర్థికంగా స్థిరపడ్డారు. బతుకు దెరువుకోసం వలసలు ఆగిపోయాయి. విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చింది. పట్టణీకరణ పెరిగి వ్యాపారాలు వృద్ధి చెందాయి. ఉన్నత విద్య కోసం ఎంతో మంది విదేశాలకు వెళ్లారు. రాను రాను అభివృద్ధిలో పల్లెలు కూడా పట్టణాలతో పోటీపడుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల

ఆగిన వలసలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంతో కాకతీయ కాలువల ద్వారా సాగునీరు అందడంతో ఈ ప్రాంతంలో మెల్లిమెల్లిగా వలసలు తగ్గిపోయాయి. ఉపాధి కోసం ఈ ప్రాంతానికి చెందిన చాలా మంది ముంబాయి, సోలాపూర్, దుబాయ్‌లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారు. ఇంకొందరు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారు. పంట చేలకు కాకతీయ కాలువ నీరు రావడంతో వేలాది ఎకరాలు పచ్చని పొలాలతో నిండిపోయాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాంతవాసుల జీవన స్థితిగతులను మార్చివేసింది. అప్పటివరకు ఉన్న కట్టు, బొట్టులో కూడా మార్పు వచ్చింది. రెండు పంటలకు నీరందడంతో రైతులు ఆర్థికంగా మెరుగుపడ్డారు. జీవనశైలి కూడా మారింది.

మెరుగుపడిన విద్య, వైద్యం

ప్రాజెక్ట్ నిర్మాణంతో విద్య, వైద్యంలో కూడా చాలా మార్పు వచ్చింది. పట్టణాల్లో ఆస్పత్రులు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు పెరిగాయి. చేతిలో డబ్బులు ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోగలిగారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరులో కూడా తమ పిల్లలను చదివిపించే స్థాయికి ఎదిగారు. 1975-76 తర్వాత ఈ ప్రాంతంలో ఉన్నత విద్య ప్రమాణాలు పెరుగాయి. 1985 తర్వాత విద్యా రంగంలో చాలా మార్పు వచ్చింది. అనేక మంది ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాంతవాసులకు కల్పతరువుగా మారింది.

తాగునీటికి తప్పిన ఇబ్బందులు

ఎస్సారెస్పీ సాగునీటికే కాకుండా తాగునీటి కొరత కూడా తీర్చింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతవాసులకు ఇప్పటికీ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీరే ఆధారం. జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల బల్దియా ప్రజలకు ప్రతియేటా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచే మూడు, నాలుగుమార్లు నీటిని విడుదల చేసి, రిజర్వాయర్ నింపుతున్నారు. ఎన్నోమార్లు కరువుతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లితో పాటు కరీంనగర్, వరంగల్ ప్రాంత ప్రజలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తాగునీరు అందించింది. జగిత్యాల జిల్లాలోని మూడు బల్దియాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే ప్రాజెక్ట్‌లో నీటిమట్టం తక్కువగా ఉన్నా కాకతీయ కాలువకు నీటిని విడుదల చేసి రిజర్వాయర్ నింపారు. ఎల్ఎండీలో ఉన్న నీటిని కరీంనగర్ పట్టణానికి తాగునీటి కోసం సరఫరా చేస్తుండగా, దిగువనున్న వరంగల్‌కు కూడా కాకతీయ కాలువ ద్వారానే నీటిని అందిస్తున్నారు.


ఎన్టీపీసీకి సరఫరా..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీరు ఉత్తర తెలంగాణలోని రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు అందించడమే కాకుండా రామగుండంలోని ఎన్టీపీసీ అవసరాలకు కూడా ఉపయోగపడుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీలు కాగా, 60 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు విడుదల చేస్తుంటారు. 10 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం యేటా కేటాయిస్తున్నారు. ఎన్టీపీసీ కోసం యేటా 7 టీఎంసీల నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ నుంచి పైపులైన్ ద్వారా ఎన్‌టీపీసీకి నీటిని తరలిస్తున్నారు.

ప్రతి ఇంటా వరి పంట..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు ఈ ప్రాంతంలో జొన్న, మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు చేసేవారు. జొన్న అంబలి, మక్క గట్కానే ఆహారంగా తీసుకుంటుండేవారు. ప్రాజెక్టు నిర్మాణంతో జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో వరిపంట సాగు పెరిగింది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో స్థితిగతులు మారాయి...: గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఆదర్శ రైతు, నాగారం



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో మా స్థితిగతులు పూర్తిగా మారాయి. నీటి వనరులు లేక చాలా ప్రాంతాల్లో భూములన్నీ బీడులుగానే ఉంటుండేవి. శ్రీరాంసాగర్ నిర్మాణం పూర్తయ్యాక ఎన్నో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు జొన్న గట్కా, అంబలి తాగి బతికాం. కాలువ నీళ్లతో వరి పంట సాగు చేసుకుని అన్నం తిన్నాం.

బీడు భూములు బంగారు నేలలుగా మారాయి..: శంకర్, కాడా సీఈ



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో బీడు భూములు బంగారు నేలలుగా మారాయి. కాకతీయ కాలువ ద్వారా నీరు రావడంతో అప్పటివరకు బీడుగా ఉన్న భూములు సస్యశ్యామలంగా మారాయి. రెండు పంటలకు నీరు ఇవ్వడం వల్ల రైతులు ఆర్థికంగా ఎదిగారు. ఈ ప్రాంతంలో జీవన స్థితిగతులు కూడా మారాయి. విద్య, వైద్యం కూడా చాలా మెరుగుపడింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో ఈ ప్రాంతవాసులు రెండు పూటలా భోజనం చేస్తున్నారు.

కాళేశ్వరంపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

- కేంద్ర పర్యావరణ బృందం రాక
- ప్రజలను సమీకరిస్తున్న టీఆర్ఎస్
- కరీంనగర్ రాజశ్రీ గార్డెన్ వేదిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

తెలంగాణలోని కోటి ఎకరాల మాగాణాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నది. ఏడాదిలోగా పంపుహౌస్‌ల నిర్మాణ పనులు పూర్తిచేసి ఈ ప్రాజెక్టు నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించడం ద్వారా దాని ఆయకట్టుకు సాగునీరందించడంతోపాటు మిడ్ మానేరు ద్వారా ఇతర జిల్లాలకు నీటిని పంపించాలని భావిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టు కోసం చేస్తున్న భూసేకరణకు అడ్డుతగులుతూ కోర్టుల్లో కేసులు వేయిస్తున్నదని టీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తూ వారికి ఆమోదయోగ్యం కాకున్నా బలవంతంగా భూసేకరణ చేస్తున్నదని, డబ్బులు దండుకోవడానికే రీ-డిజైనింగ్ చేసి ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని, దీనివల్ల పెద్దగా ప్రయోజనమేమీ లేదని కాంగ్రెస్ చెబుతున్నది.

● కరీంనగర్ రాజశ్రీ గార్డెన్‌లో..

ఈ నేపథ్యంలో ఈ నెల 22న కేంద్ర పర్యావరణ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. పర్యావరణ అనుమతుల కోసం ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుండగా దీనిని ప్రాజెక్టుపట్ల ప్రజల అభిప్రాయం ఎలా ఉందో చాటేందుకు వినియోగించుకోవాలని అధికార పార్టీ భావిస్తున్నది. 45 రోజుల క్రితమే ఈ ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి అందుకు రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్‌ను వేదికగా ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుకు ప్రజల ఆమోదం ఎంతగా ఉందో కేంద్ర బృందం ఎదుట ప్రదర్శించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వద్ద గోదావరి నదిపై నిర్మించే మూడు బ్యారేజీలు, ఆ బ్యారేజీలకు అనుబంధంగా నీటిని ఎత్తిపోయడానికి నిర్మిస్తున్న పంపుహౌస్‌లతో ప్రజలకు లాభమేకాని ఏమాత్రమూ నష్టం లేదని ప్రజలు భావిస్తున్నారని ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడయ్యేలా అధికార పార్టీ చర్యలు తీసుకుంటున్నది.

● ఉమ్మడి జిల్లా నుంచి ప్రజల సమీకరణ..

ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలతోపాటు ఇతర ప్రజలు కూడా వచ్చి ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ మద్దతు ప్రకటించాలని ఆయా ప్రాంతాల శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు విజ్ఞప్తులు చేశారు. వారందరిని ఈ ప్రజాభిప్రాయ సేకరణ సభకు తరలించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గృహంలో శనివారం సాయంత్రం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న రేకుర్తిలో, 24న మెట్‌పల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ ఉన్నందున నాలుగు జిల్లాల పరిధిలోని ప్రజలు ఈ సమావేశానికి హాజరై ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలంగా ఉన్న విషయాన్ని స్పష్టం చేసేలా చూడాలని కోరారు. ఆ మేరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని అందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ తమ పరిధిలోని ప్రజాప్రతినిధులకు సూచనలు జారీచేసి ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భూసేకరణ విషయంలో ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని పలు ఆందోళనలు చేపట్టిన కాంగ్రెస్‌కు మాత్రం ఈ ప్రజాభిప్రాయ సేకరణ అంశమే తెలిసినట్టు లేదు. ఆ పార్టీతోపాటు విపక్ష పార్టీల్లోను ప్రజాభిప్రాయ సేకరణపై కదలిక లేదు. ప్రాజెక్టు పరిధిలోని జిల్లాల్లో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. రేకుర్తిలో జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియకు కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దీనికి హాజరువుతారు.

'181 సేవలు వినియోగించుకోవాలి'

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ఉమెన్ హెల్ప్ లైన్ 181 టోల్ ఫ్రీ నెంబర్ సేవలను వినియో గించుకోవాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మహిళలు, బాలికలపై దాడులు, హింసలు, లైంగిక వేధింపులకు అడ్డుకట్టవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉమెన్ హెల్ప్‌లైన్ 181 సేవలపై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 181 హెల్ప్‌లైన్ మహిళలకు గృహహింస, పనిచేసే చోట, లైంగిక, వరకట్నపు వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, రవాణాల నివారణకు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి రాములు, డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమాధికారి ఎం శారద పాల్గొన్నారు.

29న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న ఉదయం 11గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

తెరుచుకున్న బ్రహ్మణపల్లి పాఠశాల

● విద్యార్థుల విజయం

పెద్దపల్లిరూరల్: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని నెల క్రితం మూసివేసిన మండలంలోని బ్రహ్మణపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారులు సోమవారం తిరిగి ప్రారంభించారు. కేవలం 29 మంది విద్యార్థులే ఉన్నారని పాఠశాలను మూసివేసిన అధికారులు ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు పంపించి, విద్యార్థులను వేరే పాఠశాలల్లోకి తరలించారు. పాఠశాల తెరువాలని నెల రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. జిల్లా కేంద్రానికి చేరుకొని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టకుండా అడ్డుకున్నారు. ఇతర గ్రామాల్లో కేటాయించిన పాఠశాలకు విద్యార్థులు వెళ్లకుండా ఆందోళనలు చేశారు. పాఠశాల తెరవాలని హైకోర్టుకు పోస్టుకార్డులు పంపించారు. శనివారం న్యాయవిజ్ఞాన సదస్సుకు వచ్చిన న్యాయమూర్తులకు గోడు వెళ్లబోసుకున్న గ్రామస్థులు కార్యక్రమానికి వచ్చిన డీఈవో వెంకటేశ్వర్‌రావును అడ్డుకుని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన కారు ఎదుట బైఠాయించారు. చివరకు సోమవారం తెరు స్తామని డీఈవో ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. కాగా సోమవారం పాఠశాలకు 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. హెచ్‌ఎం సురేంద్రకుమార్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యార్థులందనీ ఒకేచోట కూర్చోబెట్టి తరగతులు నిర్వహించారు. నెల రోజులు గా పాఠశాల విషయంపై ఉద్రిక్తతంగా ఉన్న గ్రామం లో ప్రస్తుతం ప్రశాంత వాతవరణం నెలకొంది. పాఠశాలను తిరిగి తెరిపించడంలో విద్యార్థులు విజయం సాధించారని గ్రామస్థులు అంటున్నారు.



డీఈవో కారును అడ్డుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

శ్రీరాంసాగర్‌కు వరద ఉధృతి

- ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు
- 19.91 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్‌కు వరద నీరు పోటెత్తింది. నిన్న, మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన ప్రాజెక్ట్‌కు ఒక్కసారి వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్ట్‌లోకి ఒక్కరోజే 9 టీఎంసీల నీరు వచ్చి చేరింది. మహారాష్ట్రలోని నాందేడ్, విదర్భలతో పాటు నిజామాబాద్, మెదక్ ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురవడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచే ఇన్‌ఫ్లో పెరిగింది. రెండు రోజులుగా ప్రాజెక్ట్‌లోకి స్వల్పంగా వరద నీరు రాగా, ఆదివారం 5 వేల క్యూసెక్కులు, సోమవారం తెల్లవారుజాము వరకు భారీగా పెరిగింది. మహారాష్ట్రలోని అంధూరా ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో అక్కడి నుంచి దాదాపు 30 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చి చేరింది. నిజామాబాద్ జిల్లాలోని నల్ల వాగు నుంచి దాదాపు లక్షా 20 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చింది. దీనికి తోడు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాపాతం నమోదు కావడంతో సోమవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి లక్షా 96 వేల క్యూసెక్కులు వచ్చింది.



శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

మధ్యాహ్నం నుంచి కాస్త వరద నీరు తగ్గుతూ వచ్చింది. సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు 39,445 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, నీటిమట్టం 13.064 టీఎంసీలకు పెరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు లక్షా 80 వేల క్యూసెక్కులు ఉండగా, ప్రాజెక్ట్ నీటిమట్టం 16 టీఎంసీలకు చేరుకుంది. మధ్యాహ్నం 2:30 గంటలకు 1,90,930 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, నీటిమట్టం 16.487 టీఎంసీలకు పెరిగింది. మధ్యాహ్నం నుంచి కాస్త ఇన్‌ఫ్లో తగ్గుతూ వచ్చింది. సాయంత్రం 4 గంటలకు ఇన్‌ఫ్లో 1,16,765 క్యూసెక్కులు ఉండగా, నీటిమట్టం 17.601 టీఎంసీలకు చేరుకుంది. రాత్రి పది గంటలకు ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో 1,16,765 క్యూసెక్కులు ఉండగా, నీటిమట్టం 19.91 టీఎంసీ(1064.40 అడుగులు)లకు చేరుకుంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో విష్ణుపురి, జైక్వాడ్ ప్రాజెక్ట్‌లు కూడా నిండిన్నట్లు సమాచారం. రాత్రి ఏ సమయంలోనైనా విష్ణుపురి గేట్లు తెరిచే అవకాశం ఉండడంతో ప్రాజెక్ట్‌లో నీటిమట్టం మరింత పెరిగే అవకాశముందని ఎస్సారెస్పీ అధికారులు పేర్కొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నిరసనల వెల్లువ..

- పోతారం చెరువు పనులు పూర్తిచేయకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మేడిపల్లి సత్యం
- సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ
- గ్రామీణ తపాల ఉద్యోగులు, జీపీ కార్మికుల ఆందోళన

జగిత్యాల టౌన్ : 90శాతం పనులు పూర్తయిన పోతారం రిజర్వాయర్ మిగితా 10శాతం పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చొప్పదండి నియోజకర్గ ఇన్‌ఛార్జి మేడిపల్లి సత్యం అన్నారు. కొడిమ్యాల మండలం పోతారం రిజర్వాయర్ నుంచి జగిత్యాల వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్ర సోమవారం జగిత్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలంలోని పోతారం గ్రామంలో ఉన్న రిజర్వాయర్ మల్యాల, కొడిమ్యాల మండలాలకు వరప్రదాయనిగా నిలిచిందని పేర్కొన్నారు. అలాంటి రిజర్వాయర్ పనులు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గత సంవత్సర కాలం నుంచి 10శాతం పూర్తికావాల్సిన పనులను కుట్రపూరితంగానే పెండింగ్‌లో పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ ఎంపీలు ఎల్లంపెల్లి నీటిని పోతారం రిజర్వాయర్‌కు చేరకుండా వేములవాడ నియోజకవర్గానికి తరలించే విధంగా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోటి ఎకరాలకు నీరు అందజేస్తామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి పోతారం రిజర్వాయర్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాడో ఆయనకే తెలుసన్నారు. ఇప్పటికైనా పోతారం రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి ఎల్లంపెల్లి నీటితో నింపాలని డిమాండ్ చేశారు. అవసరం అయితే వర్షాకాల సమావేశంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బీజేపీ జాతీయ కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటిని హైదరాబాద్, గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలకు తరలించేందుకే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వం అని మండిపడ్డారు.


పాదయాత్ర చేస్తున్న అఖిలపక్ష నాయకులు


నీళ్లివ్వాలని డీఆర్వోను వేడుకుంటున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు

పాత ప్రాజెక్టుల మరమ్మతు పనులను పక్కన పెట్టి కొత్త ప్రాజెక్టులను కమీషన్ల కోసమే నిర్మిస్తున్నారని ఆరోపించారు. రైతు ఆత్మహత్యల విషయంలో తెలంగాణ 2వ స్థానంలో ఉందని అలాంటి ముఖ్యమంత్రికి రైతు పురస్కారం ఇవ్వడం అవివేకమన్నారు. నీటి కోసం తపిస్తున్న రైతులు రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను నీళ్లల్లో ముంచుతారని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్ మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో పోతారం చెరువును నింపడంలో చొప్పదండి ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. బీజేపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి లింగంపెల్లి శంకర్ మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటిని చొప్పదండి నియోజకవర్గంలోని 46 చెరువులను నింపడానికే డిజైన్ చేశారని పేర్కొన్నారు. అలాంటి నీటిని హైదరాబాద్, వేములవాడ ప్రాంతాలకు తరలిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ కలెక్టర్ శ్యాం ప్రకాశ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మహంకాళి రాజన్న, భోగ వెంకటేశ్వర్లు, భాజోజీ భాస్కర్, ఇందూరి సత్యం, రవి, సిరికొండ శ్రీనివాస్, నేళ్ల రాజేశ్వర్ రెడ్డి, అనుమండ్ల రఘు, విజయలక్ష్మి, సిరాజొద్దీన్ మన్సూర్, అంజయ్య, బత్తిని శ్రీనివాస్, గుర్రం నర్సయ్య, దేవేందర్ రెడ్డి, రమేష్ రావు, మల్యాల, కొడిమ్యాల, గంగాధర, జగిత్యాల మండలాల అఖిలపక్షం నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాదయాత్రలో అఖిలపక్షం నేతలు

మల్యాల : ఎల్లంపెల్లి నీటితో కొడిమ్యాల మండలం పోతారం చెరువును నింపి మల్యాల, కొడిమ్యాల మండలం పోతారం చెరువును నింపి మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని 46 చెరువులు నింపాలంటూ ఆదివారం పోతారం చెరువు నుంచి చేపట్టిన పాదయాత్ర రెండవ రోజు మల్యాల మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా మల్యాలలో అఖిలపక్షం నాయకులు, టీడీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పోతారం రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బండ శంకర్, లింగంపెల్లి శంకర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, నెళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, మల్యాల గణేష్, అనుమండ్ల రఘు, గుర్రం నర్సాగౌడ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి, గుడి మల్లిఖార్జున్ రెడ్డి, తైద భూపతి, ముత్యం శంకర్, గాజుల అజయ్, మ్యాక లక్ష్మణ్, బద్దం కిషన్‌రెడ్డి, అరుణ్‌రావు, ముద్దం రమేష్, నల్లపు మల్లేశం పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన

జగిత్యాల అర్బన్ : గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తపాల ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె అరవ రోజుకు చేరింది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక హెడ్ పోస్టాఫీసు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు జిల్లాలోని గ్రామీణ తపాల ఉద్యోగులంతా తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి, కలెక్టరేట్ అధికారులకు పలు డిమాండ్‌తో కూడిన వినతపత్రాన్ని సమర్పించారు. వీరి ఆందోళనకు జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగులు కాంతారావు, శేఖర్‌గౌడ్, భోగ సత్తన్న, గంగాధర్, సుమారు 250 మంది ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

జగిత్యాల టౌన్ : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమానవేతనం వెంటనే అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీవో 14ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ టీఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి 12నెలల పూర్తి వేతనం ఇవ్వాలని కోరారు. మహిళా ఉద్యోగులకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం చేపట్టిన ధర్నాకు టీడీపీ నాయకులు భోగ వెంకటేశ్వర్లు, మహంకాళి రాజన్న, వొల్లం మల్లేశం, బాలె శంకర్, అనుమల్ల జయశ్రీ, రఘు, సిరికొండ శ్రీనివాస్, ఉపాధ్యాయ నాయకులు మద్దతు తెలిపారు.

జీపీ కార్మికుల నిరసన

జగిత్యాల టౌన్ : గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం ఇచ్చి క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికుల ధర్నాకు జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సంజయ్‌కుమార్‌లు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్లను రెగ్యులర్ చేసి గ్రేడ్-2, పంచాయతీ కార్యదర్శిగా నియమించాలని కోరారు. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ కవిత దృష్టికి జీపీ కార్మికుల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వోలపు గంగమల్లు, తిరుపతి, కిరణ్‌రెడ్డి, శంకర్, ప్రభాకర్, గంగారాం, జమీల్, భరణి, సురేష్, సుధాకర్, రాకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు


ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు


తపాలా ఉద్యోగులకు మద్ధతు తెలుపుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న సంజయ్ కుమార్

హరితహారం లక్ష్య సాధనలో వేగం పెంచాలి : కలెక్టర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : హరితహారం లక్ష్య సాధనలో అధికారులు వేగం పెంచాలని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. సోమవారం కోరుట్ల తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హరితహారం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, ఎక్సైజ్, వ్యవసాయం, మొక్కలు నాటడం ఈ నెల 31లోగా పూర్తి చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ నెల ఆఖరులోగా మొక్కలు నాటడం పూర్తి చేసినట్లు ధ్రువీకరణ సమర్పించాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్, డంపింగ్ యార్డు, వైకుంఠ ధామాల్లో మండల అభివృద్ధి అధికారులు ఈవోపీఆర్‌డీలతో మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. గుంతలు తవ్వడం, హోం సైడ్ మొక్కలు నాటడం ఒకే రోజు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈజీఎస్ చెల్లింపులు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తాటిపెల్లి నుంచి ఎస్సారెస్పీ కెనాల్ వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్మృతి వనాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున పెద్ద ఎత్తున మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సుందర వరదరాజన్, కోరుట్ల ఎంపీడీవో సంతోష్, తహసీల్దార్ ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్యాలలో నకిలీ రూ.500 నోటు కలకలం

మల్యాల : మల్యాల మండల కేంద్రంలో రూ.500 నకిలీ నోటు కలకలం రేపింది. కొత్తగా వచ్చిన నోట్లలో రూ.500 నోటును గుర్తించిన కొందరు పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. ఓ గుర్తు తెలియని వ్యక్తి మల్యాల అంగడి బజార్‌లోని బట్టు శేఖర్ కిరాణం దుకాణంలో కొంత సామగ్రి కొనుగోలు చేసి, రూ.500 నోటు ఇచ్చాడు. దానిని పరిశీలించిన దుకాణ యాజమాని, స్థానికులు నోటు అసలు నోటు కన్నా భిన్నంగా ఉండటంతో సదరు వ్యక్తిని నిలదీశారు. సమీపంలోనే ఉన్న ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను పిలిచి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నోటు ఇచ్చిన వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. నోటు నుంచి కలర్ పోతుండటంతో నకిలీదని నిర్ధారణకు వచ్చారు. అతని వద్ద మరికొన్ని రూ.500 నోట్లు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.



నకిలీనోటు

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

పాయిజన్ ప్లాంట్స్

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్స్, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ క్యాస్కెడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.
అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి




జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా కానీ పురిలో లేను
ఉప్పంలో ఉన్నా కానీ గుప్పంలో లేను
వరిలో ఉన్నా కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

ASIAN GPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN Cinemas Attapur 10.50,4.30,7.30

ASIAN Radhika Movieplex కాప్రా - 10.50,4.25,10.20

ASIAN Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

KVK Multiplex 11.00,2.00,10.20

ASIAN Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00


కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
- ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR 10.20,1.30,4.40,7.50,11.00
- PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- 11.30,2.30,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- MULTIPLEX 11.00,4.30,7.30,10.00
- ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ - కాచిగూడ
- Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా

ఆరాదన 70 ఎంఎం ఎ/సి - తార్నాక

కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి

శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

రాఘవేంద్ర 35 ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి
కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా
SSV సినీపార్క్ 70 ఎంఎం /సి - పటాన్‌చెరు

లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN SHAH షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
Swagath కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్
సూపర్ ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
BRహైటెక్ ఎ/సి - మాదాపూర్
విమల్ 70 ఎ/సి - బాలానగర్
సాయిరంగ - మియాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
SVC **ఈశ్వర్** - అత్తాపూర్
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
INDIRA **రామకృష్ణ** 70 - అబిడ్స్
శ్రీసాయిపూజ - సూరారం
MUKTA A2 **రామకృష్ణ** 35 - అబిడ్స్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శివరంజిని - ఇస్నాపూర్
జ్యోతి ఎ/సి - ఐడిఏబొల్లారం

మరియు మీ అభిమాన థియేటర్లలో
KFC ENTERTAINMENT

సామూహిక సెలవు

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్: తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌లో భాగంగా సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించనున్న సామూహిక సెలవు పోస్టర్‌ను స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సోమవారం రిజిస్ట్రార్ యం.రవీందర్‌రావు అవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ 'పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు' అని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు విశ్రమించేది లేదని అన్నారు. లోపాభూయిష్టమైన కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని, సెప్టెంబరు 1న చేపట్టే ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక దీక్షలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పింగళి సుధాకర్, జైశెట్టి విజయ్‌కుమార్, రవి, గంగాధరి మహేష్, సర్వ సతీష్, గొల్లపలి మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాముహిక సెలువుకు పండిత పరిషత్ మద్దతు

సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న చేపట్టే సాముహిక సెలవు, హైదరబాద్‌లో జరిగే మహాధర్నాకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ పూర్తి మద్ధతును ప్రకటిస్తుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నందగిరి లింగయ్య, వేల్పుల స్వామియాదవ్‌లు తెలిపారు. సీపీఎస్ రద్దు కోసం చేపట్టే ఉద్యమంలో బాషా పండితులు, ఉద్యోగ, ఉపాధ్యాయులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో దండె రాజేందర్, భూక్య రాజేష్‌నాయక్, చింతామని కృష్ణస్వామి, సూర్యనారాయణ, సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, రిహాన, సంధ్యారాణి పాల్గొన్నారు.

'ఉచిత విద్యుత్‌ను అందించాలి'

గొల్లపల్లి: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఉచిత విద్యుత్, సౌండ్ సిస్టమ్, పూజా సామగ్రి, లైటింగ్ వంటి మౌలిక వసతులను ప్రభుత్వమే సమకూర్చాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ కార్యకర్తలు తహసీల్దార్ సుమ చౌదరికి వినతి పత్రం అందజేశారు. సోమవారం గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వీహెచ్‌పీ మండల శాఖ అధ్యక్షుడు లక్కాకుల రవి ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయానికి ఊరేగింపుగా తరలివచ్చారు. ప్రభుత్వం గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసేవరకు ఉచిత విద్యుత్‌తో పాటు పూజా సామగ్రిని అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాయి కృష్ణ, సిద్దు, లక్ష్మన్, రవితేజ, రాకేష్, సతీష్ పాల్గొన్నారు.

India's largest trade partner?

FOR ALL COMPETITIVE EXAMS

Current Affairs & GK

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh



A. Ravi Prakash Reddy
Senior Faculty

5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్థ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) $10^{2}\ \Omega$ బి) $10^{4}\ \Omega$ సి) $10^{5}\ \Omega$ డి) $10^{6}\ \Omega$

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

			25) సి	34) బి	43) డి
1) బి	9) సి	17) ఎ	26) బి	35) సి	44) సి
2) సి	10) డి	18) బి	27) సి	36) బి	45) బి
3) బి	11) బి	19) సి	28) డి	37) సి	46) ఎ
4) ఎ	12) డి	20) బి	29) సి	38) ఎ	47) ఎ
5) డి	13) సి	21) బి	30) బి	39) సి	48) బి
6) బి	14) బి	22) బి	31) బి	40) బి	49) సి
7) బి	15) ఎ	23) ఎ	32) సి	41) డి	50) బి
8) ఎ	16) బి	24) ఎ	33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్‌**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జీఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

ఆలయాల్లో భక్తుల సందడి



దుబ్బరాజన్న ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో శ్రావణ సందడి నెలకొంది. శ్రావణ మాసంలో ఆఖరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఉన్న రావి చెట్టు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద మహిళలు సోమవతి వ్రతాలు ఆచరించారు. నేరెళ్ల రాజ రాజేశ్వర స్వామి ఆలయం ఆవరణలో లోక క్షేమార్థం రిటైర్డ్ ఎస్పీ మాదాసు రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ మాదాసు జయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. మండలంలో పొలాస అమవాస్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సారంగాపూర్: జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన దుబ్బరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమవారం భక్తులు కోడెమొక్కులు, కుంపటి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచులు తోడేటి శేఖర్ గౌడ్, గుర్నాథం లక్ష్మి, ఆలయ చైర్మన్ పొరండ్ల శంకరయ్య, ఈవో కాంతరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మిరాజం, ఉపసర్పంచ్‌లు, అనంతుల స్వామి, బొమ్మకంటి అశోక్, అర్చకులు, చంద్రశేఖర్, కైలాసం, సాగర్ పాల్గొన్నారు.

వెల్గటూర్: మండలంలోని కోటిలింగాల కోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి సోమవారం భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం పొలాల అమావాస్య కలిసి రావడంతో భక్తులు శివుడికి అభిషేకాలు చేశారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. ఆలయ చైర్మెన్ నారాయణ రావు ఆధ్వ ర్యంలో పూజారులు సంజీవ్ శర్మ, నాగరాజు శర్మ, అన్వేష్ శర్మ పూజలు నిర్వహించారు.



పూజలందుకుంటున్న సోమేశ్వరుడు

మల్లాపూర్: శ్రావణ మాసపు చివరి సోమవారం కావడంతో శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. సోమేశ్వర కొండపై ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం చేశారు. వరదపాయసం సమర్పించి పూజలు చేశారు.

ఘనంగా గోపాల కాలువలు

● ముగిసిన లోకమాత పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ, చైర్ పర్సన్

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని పురాణిపేట లోకమాత పోచమ్మతల్లి దేవాలయంలో 55వ వార్షికోత్సవాన్ని పాలకమండలి సభ్యులు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు గోపాల కాలువలు, విశిష్ట అర్చన చేపట్టారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, దుర్గామాత, అమ్మవారి వేషధారణలతో సందడి చేశారు. మహిళలు, చిన్నారులు కోలాటాలతో అలరించారు. ఉట్టి కొట్టి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎస్పీ అనంతశర్మ, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్, బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో అతిధులనుసన్మానించారు. అనంతరం భజన మండలి భక్తులు విశేషణ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజుల రాజేందర్, నాగ మల్ల మనోహర్, గాజోజీ గోపాల చారి, రేపల్లె హరిక్రిష్ణ, విద్యాసాగర్, రాఘవచారి, చంద్రప్రకాశ్, గంగాధర్, మల్లికార్జున్, గంగాధర్, సుగు ణాకర్, శ్రీనివాస్, సదాశివ్, చిన్న శంకరయ్య, లక్ష్మీనారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





కోలాటమాడుతున్న మహిళలు



చిన్నారుల వేషధారణ

● నృసింహుని సన్నిధిలో కలెక్టర్



స్వాగతం పలుకుతున్న వేదపండితులు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నృసింహస్వామిని కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్, నల్గొండ కలెక్టర్ సత్యనారాయణరెడ్డి సతీమణి పావని, కుటుంబ సభ్యులు సోమవారం వేర్వేరుగా దర్శించుకున్నారు. అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు ఆశీర్వదించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, ధర్మకర్తలు అక్కెనపెల్లి సునీల్‌కుమార్, మామిడి లింగన్న ప్రసాదం అందజేశారు. ధర్మపురి మండల తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆలయ అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, ధర్మకర్తలు అక్కెనపెల్లి సునీల్‌కుమార్, మామిడి లింగన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఉన్నతంగా మెదిలితేనే భవిష్యత్



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

జగిత్యాల అర్బన్: విద్యార్థులు ఉన్నతంగా మెదిలితేనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని శాతవాహన యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రంగ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని విరూపాక్షిగార్డెన్‌లో సోమవారం ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల కరస్పాడెంట్ యం.నవీన్‌రెడ్డి, కళాశాల డీన్ మునీంధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎవో శంకరయ్య, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా పొలాల అమావాస్య



కోరుట్లలో పూజ చేస్తున్న భక్తులు

కోరుట్ల: పట్టణంలో సోమవారం పొలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని గంగంపేట ప్రాచీన పశ్చిమాభిముఖ మహదేవస్వామి దేవాలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పాలెపు వెంకటరమణ శర్మ, పాలెపు కార్తిక్, భరద్వాజ శర్మల ఆధ్వర్యంలో మహాలింగార్చన సహిత రుద్ర హవనం, నవగ్రహ హోమాదులు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గెల్లె గంగాధర్, కమిటీ సభ్యులు కొత్త హనుమయ్య, శోభ పాల్గొన్నారు.